ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 6 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 250 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పత్తి చేనులో పెద్దపులి గాండ్రింపులు!



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం






## సీఎం రేవంత్

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

డ్వాక్రా సంఘాల ఉత్పత్తులను విక్రయించడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చేసింది. నగరం నడిబొడ్డులోని శిల్పారామంలోని 3.5 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ ను గవర్నర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, ఇతర నాయకులు, అధికారులు హాజరైయ్యారు.

మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆయా సంఘాల పనితీరును తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ%ూ% తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ సంకల్పాన్ని అభినందించారు. మహిళా సాధికారత కోసం తెలంగాణలో మంచి ప్రయత్నాలు జరుగుతున్నాయని కొనియాడారు. ఈ స్వయం సహాయక మహిళ సంఘాలు ఎంతో నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేస్తున్నారని, వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వెళుతున్నారని భవిష్యత్తులో మరింత శక్తివంతం కావాలని ఆకాంక్షించారు.

ఆడబిడ్డలు అదానీ, అంబానీలతో పోటీ పడాలని సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ%ూ% కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి వచ్చిన గవర్నర్ జిష్ణదేశ్ శర్మకు కృతజ్ఞతలు చెప్పారు. కోటి మంది మహిళలను

## తల తాకట్టు పెట్టి అయినా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ఇచ్చిన హామీ మేరకు తల తాకట్టు పెట్టి అయినా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పేదవాడు అయితే చాలు.. పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని పేర్కొన్నారు.. హైదరాబాద్ కలెక్టరేట్ లో ఇవాళ జరిగిన ఒక కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి సొంతిల్లు అనేది ఒక డ్రీమ్.. ఈరోజు ఇళ్లు పొందిన లబ్దిదారుల ఆనందం చూస్తుంటే ఇంతకంటే మంచి కార్యక్రమం ఉండదనిపిస్తోందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు.

ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి అర్హుల వివరాలు సేకరిస్తారని.. ఎలాంటి పైరవీలు లేకుండా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల వివరాల నమోదుకు యాప్ ప్రారంభించామని వెల్లడించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి స్టేషన్ కు తరలించారు. విధులు అడ్డగించి బెదిరించారని ఇన్ స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు మేరకు కౌశిక్ రెడ్డి సహా 20మంది అనుచరులపై బుధవారం బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈక్రమంలో ఇవాళ ఆయన్ను అరెస్టు చేశారు.



# అల్లు అర్జున్‌పై కేసు నమోదు

## సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట -వివాహిత మృతి

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా బుధవారం అర్ధరాత్రి తొక్కిసలాట చోటు చేసుకుంది.ప్రీమియర్ షో సందర్భంగా చోటు చేసుకున్న తొక్కిసలాటలో రేవతి (39) మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) తీవ్రంగా గాయపడ్డాడు. పరిమితికి మించి ప్రేక్షకులు థియేటర్‌కు రావడంతో పోలీసులు లాఠీ చార్జ్ చేయవల్సి వచ్చింది.



# రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు..



**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

జీహెచ్ఎంసీ పరిధిలో హెచ్-సిటీ రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఆరు జోన్లలో 5 ప్యాకేజీల్లో చేపట్టే పనులకు రూ.5,942 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే టెండర్లు పిలిచి ఈ నిధులతో పనులు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా ఇందులో అత్యధికంగా సికింద్రాబాద్ జోన్ లోని ఏఓసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి రూ.940 కోట్లు విడుదల చేసింది. శేరిలింగంపల్లి జోన్లో ఖాజాగూడ, ఐఐఐటీ జంక్షన్, విప్రో జంక్షన్‌ల అభివృద్ధికి రూ.837 కోట్లు విడులయ్యాయి.

ఇక మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఫ్లైఓవర్, లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు మూడు లేన్ల అండర్‌పాస్‌ల నిర్మాణానికి రూ.530 కోట్లు విడుదల చేసింది. ఎల్‌బీనగర్ జోన్లో టీకేఆర్ కళాశాల జంక్షన్ నుంచి మందమాలమ్మ చౌరస్తా వరకు ఆరు లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.416 కోట్లు, ఖైరతాబాద్ జోన్లో జంక్షన్ పరిధిలో రైతిబౌలి నుంచి నానల్‌నగర్ వరకు మల్టీ లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.398 కోట్లు విడుదల చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం

## రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (అక్షరం న్యూస్)**

ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ%ూ% "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు.

రూ.10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ.5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన



# కాంగ్రెస్ గ్యారెంటీల గారడి..6 అబద్ధాలు...66 మోసాలు....కరపత్రాలు పంపిణీ, మోటార్ సైకిళ్ళ ర్యాలీ...

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 5/అక్షరం న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ గ్యారెంటీల గారడి. 6 అబద్ధాలు..66 మోసాలు... అనే పేరుతో ఉన్న కరపత్రాలు పట్టణంలో పంచడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీ ఆర్ టి సి బస్ స్టాండ్ ఆవరణ నుండి యుబి రోడ్, మసీద్ సెంటర్, పాత మార్కెట్, సాయిబాబా గుడి, రామాలయం వీధి, అంబేద్కర్ సెంటర్, చర్ల రోడ్, ఐటీడీఏ రోడ్ మీదుగా బస్ స్టాప్ సెంటర్ లో ముగిసింది. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ బహిరంగ సభలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ, మల్లి ఖార్జున్ ఖర్గే , మిగతా నాయకుల సమక్షంలో సోనియా గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల గురించి వాగ్దానాలు చేశారు అన్నారు.
రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సహాయం,
2 లక్షల రూపాయల బ్యాంకు రుణాలు మాఫీ అంతా బూటకం అన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన చదువుకుంటున్న అమ్మాయిలకు స్కూటీ ఇస్తాం అన్న హామీ కానీ, ప్రతీ నెల మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తాం అని చెప్పిన 1 లక్ష రూపాయలు కానీ,1 తులం బంగారం కానీ ఇంకా అందని ద్రాక్ష లాగానే మిగిలింది అని వాపోయారు.వృద్ధులకు 4000 రూపాయలు పెన్షన్, 10 లక్షలు రూపాయల దాకా ఉచిత వైద్యం, ఇళ్ళు లేని వారికి ఇంటి స్థలం, నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇస్తాం అన్న హామీ, విద్యార్థులకు 5 లక్షలు రూపాయల విద్యా భరోసా కార్డు ఇస్తాం అన్న మోసపూరిత గారడీ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఉన్న అధికారాన్ని కూడా నియంతృత్వ ధోరణితో విద్యార్థుల, రైతుల సమస్యలపై పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు ఎంతమాత్రం లేదు కావునా వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేసి దిగిపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన



వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి.

## సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి.

**ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ కి వినతి పత్రం అందించిన సిఐటియు.**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 5/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో



కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి, మమత, బాయమ్మ , తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ













రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 05 / అక్షరం న్యూస్ : స్వామి యే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఎన్టీఆర్ నగర్ మార్మోగింది. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి ఎన్టీఆర్ నగర్ లో అయ్యప్ప మహపడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ యాదవ్ గొల్ల మణికంఠ యాదవ్ కన్నె స్వామి ఇంటి వద్ద ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ఎన్టీఆర్ నగర్, మార్మోగింది. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో%ొ% శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అయ్యప్ప స్వా మికి పంచామృతాభిషేకం చేసి కనుల పండుగగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహిం చారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభి షేకా లు నిర్వహిం చారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్య ప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు.అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో మహా పడిపూజ లో పాల్గొని ఎంతో ఉత్సాహంగా పెటేతులై ఆడారు. ఈ సందర్భంగా స్వరూప నాగేష్ యాదవ్ మాట్లాడుతూ%ొ% మణికంఠ యాదవ్ మొదటి సంవత్సరం అయ్యప్ప మాల వేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజలు అత్యంత వైభవంగా నిర్వహించామని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యా త్మిక భావన కలిగి ఉండాలని సూచించారు. ఈ మహపడిపూజ మహొత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన గ్రామ శాఖ అధ్యక్షుడి ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/డిసెంబర్ -05(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ ఆధ్వర్యంలో కేటీఆర్ సేన మండల ఉపాధ్యక్షుడు కరెడ్ల మల్లారెడ్డిఆధ్వర్యంలో కేటీఆర్ సేనా గ్రామ శాఖ అధ్యక్షుని గా ఆస సురేష్, ఉపాధ్యక్షుడిగా. రాగి బిక్షపతి
కార్యదర్శిగా. ఓన్నాజిపేట కృష్ణ స్వామి ప్రధాన కార్యదర్శిగా. మేకల మల్లేష్
సంయుక్త కార్యదర్శిగా. ఓన్నాజీపేట నరేష్
సోషల్ మీడియా. ఎండి.. షరీఫ్ లు నియమితులు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై పోరాడతారని పార్టీ పటిష్టంగా బలపరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో కేటీఆర్ సేనా మండల ఇంచార్జి గాడిచర్ల భరత్, కార్యదర్శి ఆంజనేయులు పడిగే . ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ బొమ్మన ఆంజనేయులు టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పిట్ల ఎల్లము మాజీ ఉప సర్పంచ్ గున్నాల నాగరాజుగౌడ్ గున్నాల రాజ్ కుమార్(కాక) . పడిగే లక్ష్మీనరసింహ. ప్రశాంత్. కోటగిరి దేవేందర్ బీ ఆర్ ఎస్ పార్టీ గూడూరు గ్రామ యూత్ కార్యదర్శి కోడూరి మనీష తదితరులు పాల్గొన్నారు

## పలు శుభకార్యాలకు హాజరైన.. మాజీ ఎమ్మెల్యే సండ్ర





**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం బస్వాపురం గ్రామానికి చెందిన కొండపల్లి శ్రీనివాసరావు - లక్ష్మీ దంపతుల కుమార్తె వివాహ శుభ కార్యక్రమానికి హాజరై వధువుత్రివేణి ను ఆశీర్వదించిన సండ్ర వెంకట వీరయ్య ...ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు దిరిశాల ప్రమీల - దాసురావు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి, తదితరులున్నారుఅదేవిధంగా కొన్నవెల్లి గ్రామానికి చెందిన టీవీ ఫైవ్ జర్నలిస్ట్ చంద్రశేఖర్ బామ్మర్ది వెంకటేశ్వర్లు స్వాతి వివాహ మహోత్సవానికి సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐలూరి శివారెడ్డి, శీలం సత్యనారాయణ రెడ్డి, పలువురు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవ విశ్వమానవసేవ - వరంగల్ జిల్లా జిడ్జి -శ్రీమతి వి. బి నిర్మల గీతంబ్



వరంగల్ జిల్లా /ఆటోనగర్ /అక్షరం న్యూస్ :అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసు వరంగల్ జిల్లా వారి ఆద్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవ వేడుకల్లో భాగంగా వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆదర్శ అందుల పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా జడ్జి హనరబుల్ శ్రీమతి శ్రీ వి. బి. నిర్మల గీతంబ్, విశిష్ట అతిధులు గా డి.ఎల్.ఎస్.ఏ. సెక్రటరీ వరంగల్ జడ్జి సాయి కుమార్ కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యురాలు శ్రీమతి. డాక్టర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం వరంగల్ జిల్లా జడ్జి మిగతా అతిధులు మాట్లాడుతూ అంధుల సేవ విశ్వమానవ సేవ అని,వారు మనో నేత్రములతో చూడగలరని అన్నారు. వీరికి చట్ట పరిధిలో ఏ సహాయ సహకారాలు కావాలన్న చేస్తామని తెలిపారు అందివచ్చిన అవకాశాలు వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లల చూపెట్టిన బ్రెయిలి లిపి లో వ్రాయడం , పాటలు పాడటం , మొబైల్ ఫోన్ అందులు ఎలా వాడుతున్నారో తను స్వయంగా చూసి తన మాటల్లో పిల్లలు సాధారణ పిల్లల కంటే ఎక్కువ నైపుణ్యం కలిగి వున్నారు అని అభినందించి పాఠశాల యాజమాన్యన్ని, సిబ్బందిని కూడా అభినందించారు. డి.ఎల్.ఎస్.ఏ. ద్వారా బ్రెయిలీ పేపర్లు, స్నాక్స్ అందించారు. జడ్జి సకలంలో స్పందించి అందించారు. తనవంతుగా 9000 వేల రూపాయిలు అందించారు.
ఈ కార్యక్రమంలో శ్రీమతి వీబీ నిర్మల గీతంబ్, డి.ఎల్ ఎస్.ఏ.జడ్జి సాయి కుమార్ గారు, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి, సంస్థ నిర్వహకులు కల్యాణి, మణి శంకర్, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి పాటలను ఆవిష్కరించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 05 / అక్షరం న్యూస్ : అయ్యప్ప స్వాముల ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ గౌలిదొడ్డి ప్రాంతం అయ్యప్ప స్వాములు ప్రభాకర్ గురుస్వామి నిర్మాణంలో జేడీఎల్ ఎస్ బ్రదర్స్, ఆరాధ్య ప్రొడక్షన్స్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి పాటలను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో తనను కూడా భాగస్వాములు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మరొకసారి యూనిట్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగురు స్వామి, లక్ష్మణ్ గురు స్వామి, ప్రసాద్ గురు స్వామి, కృష్ణ గురుస్వామి, పరమేశ్వర స్వామి, సుధాకర్, శ్రీనివాస్ యాదవ్, మహేష్, సూర్య పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలను పెంచే విధంగా అసెంబ్లీ లో మాట్లాడాలి.

### ఎమ్మెల్యే కునంనేని సాంబశివ రావు గారికి వినతి పత్రాన్ని అందజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 5 డిసెంబర్/ అక్షరం న్యూస్:**

సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని అసెంబ్లీ సమావేశాల్లో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు చర్చించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు డి వీరన్న భూక్యా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినప్పటికీ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో, వేతనాలు పెంచడంలో, పని ప్రాంతాల్లో సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం అయిందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని, కోల్ ఇండియా మాదిరిగా సింగరేణిలో కూడా వేతనాలు ఇస్తామని చెప్పి సంవత్సరం గడుస్తున్నా కూడా కార్మికుల పట్ల వారి సంక్షేమ పట్ల ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. తక్షణమే సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చ చేసి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్రానికేతలమానికంగా ఉన్న నల్ల బంగారం బొగ్గు బావల అభివృద్ధి కోసం పాటుపడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సూచిక నడవడానికి కీలక పాత్ర పోషిస్తున్న సింగరేణి సంస్థ పర్మనెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులు సమానంగా పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల వారి హక్కుల పట్ల అసెంబ్లీలో మాట్లాడి న్యాయం చేయాలని



సిఐటియు నాయకులు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబశివరావు గారు మాట్లాడుతూ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజాపాలనలో ఆర్టీసి సేవలు భేష్

### తొలి పథకానికి అపూర్వ స్పందన
### సిబ్బంది, ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి
### ఆర్టీసి కార్మికుల శ్రేయస్సుకు కృషి
### ఎమ్మెల్యే కూనంనేని






**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 05 (అక్షరం న్యూస్)**

ప్రజాపాలన నిర్వహణలో ఆర్ టిసి సేవలు భేష్ అని, ప్రభుత్వం, అధికారంలోనికి వచ్చిన తర్వాత చేపట్టిన తొలిపథకం ఇదే కావడం, ఆ పథకానికి అపూర్వ స్పందన రావడానికి సిబ్బంది కృషి అమోఘమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తగూడెం ఆర్టీసి డిపో ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన మహిళకు ఉచిత బస్ రవాణా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ పథకానికి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఈ పథకం అమల్లోనికి వచ్చిన తర్వాత ఆర్టిసి లాభాల బాటపట్టిందన్నారు. ఎన్నో ఏళ్లుగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆర్టిసి ప్రస్తుత ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా మహిళకు ఉచితంగా ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో రాష్ట్రం మొత్తం పర్యటించవచ్చని అన్నారు. ఇళ్లకే పరిమితమైన మహిళలు నేడు ఉద్యోగ, ఉపాది రంగాల వైపు దృష్టి సారించేందుకు కృషి చేస్తున్నారని, స్త్రీ శక్తి మరింతగా వినియోగంలోనికి వచ్చిందన్నారు. కుటుంబాల్లో అనుబంధాలు కూడా పెరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, బంధువుల ఇళ్లకు పెద్ద ఎత్తున రాకపోకలు పెరిగాయని, దైవదర్శనాలకు ప్రజలు అధిక సంఖ్యలో వెలుతున్నారని చెప్పారు. పథకం అమలులో ఆర్టిసి సిబ్బంది పనితీరు బాగుందని, అదే క్రమంలో సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని, చిన్నచిన్న లోపాలు తారసపడినప్పుడు సరిదిద్దుకుంటూ ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా పెంచాలన్నారు. అనంతరం ఆర్టిసి కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్టిసి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, కొత్తగూడెం డిఎం రవీంధర్ గౌడ్, భద్రాచలం డిఎం తిరుపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాపా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, జోసఫ్ పాల్గొన్నారు

## రాజేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమలైకు తరలివెళ్లిన అయ్యప్ప భక్త బృందం





**రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 05 / అక్షరం న్యూస్ :**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో శబరిమలై యాత్ర విజయవంతం కావాలని అయ్యప్ప భక్త బృందం రాజేందర్ గురు స్వామి ఆకాంక్షించారు. మణికొండ మున్సిపల్ పరిధిలో ఆధ్వర్యంలో స్వామివారి మండల దీక్షను పూర్తి కావడంతో మణికొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో ఐక్యతకు మారుపేరుగా, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి భజన స్తోత్రాలతో కూడిన ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మర్రిచెట్టు కూడలి బస్టాప్ వెనక గల అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని నలమై మంది స్వాములు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు స్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు, ఆలస్యం నవీన్ కుమార్, మాల్యాద్రి నాయుడు, షేక్ ఆరీఫ్, బాలాజీ, భరత్ రెడ్డిలు తదితరులు పాల్గొని అయ్యప్ప స్వాములకు వీడ్కోలు పలికారు.

## బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి...భారీ కార్ల ర్యాలీతో బయలుదేరి వెళ్లిన.... తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

సత్తుపల్లి మండలం పరిధిలోని బుగ్గపాడు
మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి సత్తుపల్లి
ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పిలుపు
మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
భారీ కార్ల ర్యాలీతో బయలుదేరి వెళ్లిన
తల్లాడ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, మాజీ
ఎంపీటీసీ సభ్యులు దగ్గుల రగుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దుండేటి వీరారెడ్డి,
దీవిల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు
గోపిశెట్టి వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, నీలాద్రి గుడి డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, రామంజవరం మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు,
యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటిక కిరణ్ కుమార్, సొసైటీ చైర్మన్లు దిరిశాల నరసింహారావు, తూము వీరభద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, మారెళ్ళ మల్లికార్జున్, గణేష్ ల రవి, తాళ్ల జోసెఫ్,
రామ అప్పారావు, జక్కంపూడి కిషోర్ ,
రాయల రాము,గోవింద శీను, పొన్నం కృష్ణయ్య,
తూము వెంకటనారాయణ, కెవి వెంకటేశ్వరరావు, పోట్టేటి జనార్దన్ రెడ్డి, వడ్డె రామారావు,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ నాయక్, జమాల్, నరేష్, యాకోబు, కృష్ణ,
గోపి గౌడ్, గొడుగునూరి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వరి కొయ్యకాలు కాల్చవద్దని రైతులకు అవగాహన

### -ఆర్నకొండ లో జరిగిన అవగాహన కార్యక్రమం



**చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 05( అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం ఆర్నకొండ లో గురువారం రోజున రైతులకు వరి లో కొయ్యకాలు కాల్చడం వలన కలిగే నష్టాలు పైన అవగాహన కల్పించారు. వరి పంటలో కొయ్యకాలు కాల్చడం వలన భూమి లో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోవడం జరుగుతుందని,తద్వారా పంటకు అందవల్సిన పోషకాలు అందకుండా, పంట తగ్గిపోవడం ,వాయువు కాలుష్యం పెరగడం జరుగుతుందని, కావున వరి కొయ్య కాల్చే బదులు రోటరీ మాల్చర్ ద్వారా దున్ని 100 కిలో గ్రాముల సూపర్ ఫాస్ఫేట్ వెస్కాడవడం ద్వారా కొయ్యకాలు మురుగడం జరుగుతుందని, పంటకు మేలు జరుగుతుందని చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వీ. వంశీ కృష్ణ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్నకొండ పీఏసీఎస్ చైర్మన్ మినుపల తిరుపతి రావు, సీఈవో కుమార స్వామి , రాజశేఖర్ పాల్గొన్నారు

## రైతులకు, సహకార సంఘ సభ్యులకు సహకార రంగం పై అవగాహనా కార్యక్రమం



**చొప్పదండి /కరీంనగర్, డిసెంబర్ 05 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం లోని ఆర్నకొండ లో గురువారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆర్నకొండ సహకార సంఘం వారు అవగాహన సదస్సును నిర్వహించారు. దీనికి హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్ మెంట్ ( ఐసీఎమ్ ) శ్యామ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరు అయి రైతులకు, సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.దీనికి కేంద్ర ప్రభుత్వ మంత్రుత్వ శాఖ సహకార సంఘానికి కేటాయించడం జరిగిందని, రైతులకు అనేక రకాలుగా కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు గాని,సబ్సిడీ లోన్ గాని, రైతులకు అనేక రకాలుగా సేవలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ముఖ్య అతిథిగా వచ్చిన శ్యాం కుమార్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో సహకార సంఘం అధ్యక్షులు మినపల తిరుపతిరావు, సంఘ సీఈవో ,కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చీకటి కుమారస్వామి, సంఘ సభ్యులు గాండ్ల రవీందర్, సుధాకర్ ,మానుపాటి లచ్చయ్య, సంఘ సభ్యులు, రైతులు సహకార సంఘ అవగాహన సదస్సు లో పాల్గొన్నారు.

## పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు..

**యాదాద్రి మన్నపేట, డిసెంబర్ 05 (అక్షరం న్యూస్)**

పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని ఎమ్మెల్సీ కోదండరాం, ప్రముఖ కవి, డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య అన్నారు.రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన డాక్టర్ అశోక్ కు గురువారం జరిగిన ఆత్మీయ అభినందన సభ,పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడారు.దివ్యాంగుడు, నిరుపేద కుటుంబానికి చెందిన అశోక్ పట్టుదలతో చదివి పి హెచ్ డి సాధించడం గర్వకారణమని కొనియాడారు.విద్య అనేది దృష్టిపెడితేనే అబ్బుతుందని,అందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.రామన్నపేటలో నెలకొల్పబోయే సిమెంట్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం చేపట్టకుండా కృషి చేస్తానని తెలిపారు.అనంతరం డాక్టర్ అశోక్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చెరుకు సుధాకర్,ఎస్.కె చాంద్, కూరెళ్ళ నర్సింహ చారి,జేమ్స్,జగదీశ్వర్,మార్టిన్,పోషబోయిన జంగయ్య,కందాల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

**.సిమెంట్ ఫ్యాక్టరీని నిర్మించొద్దని వినతి**

రామన్నపేటతో పాటు సమీప గ్రామాల ప్రజలకు హాని కలిగించే అదాని సిమెంటు ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ కోదండరాంను పలువురు కోరారు.సిమెంటు ఫ్యాక్టరీ నిర్మాణంతో ఈ ప్రాంత వాసులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, వెంటనే ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతులను రద్దు చేయించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఎమ్మెల్సీ కోదండరాం ఇట్టి సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నిర్మాణం చేపట్టకుండా కృషి చేస్తానని సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య,నోముల శంకర్,ఎండి ఇమామ్,గడ్డం యాదగిరి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

### వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం
### అస్తవ్యస్తంగా ఉన్న రికార్డుల నిర్వహణపై అసంతృప్తి
### ప్రభుత్వ వైద్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తే కఠినచర్యలు తప్పవు
### వైద్య సిబ్బంది పనితీరుపై విచారణకి ఆదేశిస్తా
### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం డిసెంబర్ 05 (అక్షరం న్యూస్)**

కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేదిలేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక ధ్రుష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువచేసేవిధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

## ఆటల పోటీలలో పథకాలు సాధించడం చాలా సంతోషకరం

**భద్రాచలం డిసెంబర్ 05 (అక్షరం న్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న వికాసం పాఠశాలలో చదువుతున్న బాల బాలికలు దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ఆటల పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం తన ఛాంబర్ లో దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో పాల్గొని వికాసం ప్రత్యేక పాఠశాల విద్యార్థులు వారు సాధించిన మెడల్స్ తో వచ్చిన చిన్నారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినికిడిలోపం, అపాక్షిక దృష్టిలోపం ఉన్న చిన్నారులు చదువుకుంటూ వివిధ క్రీడలలో పాల్గొని మెడల్స్ సాధించడం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలలో వినికిడి లోపం అనిత షాట్ పుట్ లో రెండవ బహుమతి పొందడం తో ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అపాక్షిక దృష్టిలోపం కలిగిన విద్యార్థి సందీప్, వైశాలి పరుగు పందెం, షాట్ పుట్ లో మొదటి బహుమతి, వినికిడి లోపం ఉన్న బాలికలు అన్నపూర్ణ, అనిత రన్నింగ్, క్యారమ్స్, షాట్ పుట్ మొదటి బహుమతి, సాగర్, భాను శ్రీ, దీపిక రన్నింగ్ షాట్ పుట్ క్యారమ్స్ లలో రెండవ బహుమతి సాధించి వికాసం పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారని, పిల్లలను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించి పథకాలు సాధించడానికి కృషిచేసిన ప్రిన్సిపాల్, టీచర్లకు ఆయన అభినందించారు.

# కాంగ్రెస్ గ్యారంటీల గారడీపై 6 అబద్దాలు..

## ... 66 మోసాలు పై చార్జిషీట్ విడుదల చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 5 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రలోని బీజేపీ కార్యాలయంలో సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలేకపోయిన హామీలపై తెలంగాణ గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకి తెలియజేయాలని ఉద్దేశంతో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈరోజూ జిల్లా ఛార్జ్ షీట్ ని బీజేపీ నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి విడుదల చేసారు. ఈసందర్భంగా సునీల్ రెడ్డి గారు మాట్లాడుతూ ముందుగా బాంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీని విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు అని, గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ ల పేరితో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేస్తోందని, వస్తుంది ఎన్నికలకు ముందు మహిళలకు ఆర్ధిక సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, ఆడబిడ్డల పెళ్ళికి తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు,కౌలు రైతులకు ఎకరానికి15000 , వ్యవసాయ కూలీలకు 12000 సాయం ఏమైందని,ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలో 2లక్షల నియామకాలు ఏమయ్యాయని, యువవికాసంలో భాగంగా విద్యార్థులకు 5లక్షల భరోసా విద్యా కార్డులు ఏమయ్యాయని,ఇందిరమ్మ ఇండ్ల కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5లక్షల రూపాయల సహాయం ఏమయ్యాయని ప్రశ్నించారు,

అంబెద్కర్ అభయ హస్తం కింద లకు 12లక్షల ఆర్థిక సహాయం ఏమైందని సునీల్ రెడ్డి ప్రశ్నించారు,పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడ్ మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏమైందని, పెద్దపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ రుడా కాదు పుడా కావాలని, పెద్దపల్లి పట్టణములు అసెంబ్లీ మరియు పార్లమెంట్ కేంద్రం కాబట్టి పోలీస్ కమిషనరేట్ మరియు మెడికల్ కాలేజి కావాలని, మొన్నటికి మొన్న పెద్దపల్లి జిల్లా పాలకుల అసమర్థత వల్ల జిల్లాకి రావాల్సిన క్యాన్సర్ ఆసుపత్రి మంచిర్యాల జిల్లాకి తరలి పోయిందని వాటన్నిటినీ సాధించి తీరుతామని తెలిపారు..కాంగ్రెస్ ప్రభుత్వ మోసలపై ఈనెల 6,7,8 తేదీల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు, బహిరంగ సభలు నిరసన కార్యక్రమాలు చేపడతామని సునీల్ రెడ్డి గారు తెలిపారు..ఈకార్యక్రమంలో యాత్ర ప్రముక్ కాసిపేట శివాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, శిలారపు పర్వతాలు, సోమరపు లావణ్య, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర్ రావు, పెద్దపల్లి రవీందర్, మేకల శ్రీనివాస్, కావటి రాజగోపాల్, అమరవది రామన్న, ఉప్పు కిరణ్, వొల్లే తిరుపతి, మత్సగిరి రాము, అజయ్ జంగపల్లి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా....

**యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టేటి. బ్రహ్మరెడ్డి**

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 ( అక్షరంన్యూస్)**



తల్లాడ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన పొట్టేటి బ్రహ్మ రెడ్డి అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో ఎన్నికల్లో యువజన పార్టీ అధ్యక్షుల కు పోటీ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి బ్రహ్మ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇందిరామ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ సోషల్ మీడియాద్వారా పథకాలను చేరవేస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు చేస్తానని ఆయన తెలిపారు. నా మీద ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ దంపతులకుముగ్గురు మంత్రులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తుమ్మల నాగేశ్వరరావు కి జిల్లా కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంతో నమ్మకంతో నాపై ఓట్ల వేసి మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా బహిరంగ విచారణ

**.. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -05 అక్షరం న్యూస్**

డిసెంబర్ 7న స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ దామాషా పై బహిరంగ విచారణ చేస్తున్నామని, దీనిలో ఆసక్తి కలిగిన బీసీ కుల సంఘాలు ప్రజాప్రతినిధులు ఇతర కుల సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజలు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జే.రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ తమాషా ఖరారు చేసేందుకు డెడికేటడ్ బీసీ కమిషన్ భూసాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డిసెంబర్ 7 న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు బహిరంగ విచారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాల స్థితిగతుల పై డెడికేటెడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత నమోదు కాని అసోసియేషన్లు వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం మెటీరియల్ సాక్షులను సంబంధిత విషయాలను కోరుకుంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొన్న విషయంలో సమర్పణలు అభ్యర్థనలు సలహాలు కమిషన్ ముందు హాజరై తెలియజేయాలని బీసీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో గాయత్రి విద్యార్థులు ఎంపిక




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 5 అక్షరం న్యూస్**

గీతా జయంతి సందర్భంగా గీతా ప్రచార సమితి, ఆధ్వర్యంలో గోదావరిఖని లో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్త పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థులు పాల్గొని తమ అద్భుతమైన గాత్రంతో శ్లోకాలను వీనులవిందు ఆలపించి ఉన్నత వర్గం విభాగం లో 9 వ తరగతి కి చెందిన పూరెళ్ళ హన్విత ప్రథమ బహుమతి, చంద్రకారి లయవర్ధిని కన్సోలేషన్ బహుమతి, మాధ్యమిక విభాగంలో 7 వ తరగతి విద్యార్థి కొమురవెల్లి కార్తీక్ ప్రథమ బహుమతి, శిశు వర్గం విభాగంలో 2 వ తరగతి విద్యార్థిని పెద్దపల్లి క్వీనా హరిణి తృతీయ బహుమతి సాధించి, ఈ నెల 8 వ తేదీన హైదరాబాద్ లోని రామంతాపూర్ లోని అరోరా కాలేజ్ లో జరిగే రాష్ట్ర స్థాయి శ్లోక కంఠస్థ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మరియు విద్యార్థుల వెంట ఉండి వారు శ్లోకాలను తక్కువ సమయంలోనే అద్భుతంగా నేర్చుకొని శృతి తో పాడేలా కృషి చేసిన ఉపాధ్యాయురాళ్ళు కొమ్ము సృజన, శాంత లక్ష్మి, రాజమణి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న ఆటో మోటార్ క్యాబ్ బంద్ నుజయప్రదం చేయండి...




**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

టియుసిఐ అనుబంధ తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో - మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న 2024న రాష్ట్ర బందు జయప్రదం చేయాలని గురువారం నగరంలోని టి యు సి ఐ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె లాల్ మియా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని రీత్యా ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బందును ఖమ్మం లో ఉన్న ఆటో వ్యాన్ టాక్సీ వాహనాలన్నీ బందులో పాల్గొనాలని, జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని, పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు 6000 రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. , ఓలా, ఉబర్, రాపిడో నిషేధించి ప్రభుత్వమే ఉచిత "యాప్"ద్వారా లాభా పేక్ష లేకుండా నిర్వహించాలని, ఆర్టిఏ ఆఫీసుల్లో యూనియన్ పేర్లతో చలామణి అవుతున్న బ్రోకర్ల వ్యవస్థ రద్దు చేయాలని, 5 లక్షల ప్రమాద బీమా ను వెంటనే రెన్యువల్ చేసి 10 లక్షల పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రగశీల మోటార్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎడ్లపల్లి ఉపేందర్ టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ నాయకులు కంకణాల శ్రీనివాస్ మలకలపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 05:**

లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో రీజియన్ చైర్మన్ చందుపట్ల రవిందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ కూరెల్లి పెద్దఉపేందర్, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనిల్, కర్మికొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, దుద్దిల్ల రాజేందర్. లక్ష్మణ్, వైద్యాధికారి కమలహాసన్, పాండరీ, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందచేత



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 5(అక్షరం న్యూస్)**

గంగారం మండలంలోని పునుగొండ్ల గ్రామానికి చెందిన ఈక వెంకటమ్మకు మంజూరైన సీఎం ఎఫ్ ఆర్ ఆర్థిక సహాయ చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు మంత్రి సీతక్క చే రువతో ఈక వెంకటమ్మకు సీఎంఆర్ఎఫ్ నుండి 60 వేయిల రూపాయలు మంజూరు అయిన్నాయి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం మాజీ సర్పంచ్ చెరుకుల సార లక్ష్మి కాంతారావు మండల యువత నాయకులు గుమ్మడి ప్రవీణ్ కుమార్ మహిళా మోకాళ్ళ సులోచన పెనక సాంబ లక్ష్మి పెనక సారక్క పెనక వెంకటలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ మెడల్ సాధించిన ట్రినిటీ విద్యార్థిని




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 05 అక్షరం న్యూస్**

ఇటీవల హనుమకొండ లోని జెఎన్ఎస్ స్టేడియం లో ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ అండర్ 17 కేటగిరిలో ట్రినిటీ స్కూల్ కు చెందిన ఎం.సహస్ర బ్రంజ్ మెడల్ సాధించింది ఈ సందర్భంగా ట్రినిటీ కరెస్పాండట్ దాసరి ప్రశాంత్ రెడ్డి మున్సిపల్ ఛైర్మన్ దాసరి మమతరెడ్డి విద్యార్థినిని అభినందించారు

## ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ స్థాయికి ఎదగాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 05:**

చదువు మధ్యలో మానేసిన వారు ప్రభుత్వం కల్పించిన ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ అనగోని సదానందం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్కు స%శీ% బంధించిన వాల్ పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ప్రత్యేక ప్రవేశాలకు ఈ నెల 11వ తేదీ వరకు అవకాశముందని, రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ, తదితర ఉద్యోగాలకు అర్హులవుతారని, ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకున్న వారెందరో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రవేశం కోసం ఫీజును మీ-సేవ, ఆన్లైన్ కేంద్రాలలో మాత్రమే చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాలకు 9346020003 నెంబర్ ను సంప్రదించాలని కోరారు, కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కీర్తి రమేష్, బాల్నె నాగభూషణం తదితరులు పాల్గొన్నారు


## చేనేత హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర చేనేత హస్తకళల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాయుడు సత్యనారాయణను కాంగ్రెస్ నాయకులు గురువారం రాత్రి సన్మానించారు. సత్తుపల్లి పర్యటన ముగించుకొని తల్లాడకు వచ్చిన ఆయనను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం నూతన వధువు పసుమర్తి సుమలతకు ఆయన అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, వ్యాపారవేత్తలు జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, నంబూరు నవీన్, జవాజి చిన్న నగేష్, తదితరులు ఉన్నారు.లి

# ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ఆవిష్కరణ..




## నేడు నుంచి లబ్ధిదారుల నమోదు...
## ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి - మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల నమోదు - మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

ఆత్మ గౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమని, ఇల్లు, వ్యవసాయ భూమిని ఆత్మ గౌరవంగా భావిస్తారని తెలిపారు. అందుకే ఇందిరా గాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూ పంపిణీ పథకాలను ప్రారంభించారని పేర్కొన్నారు.రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం : దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ, ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదని తెలిపారు. రూ.10 వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం, ఇవాళ రూ.5 లక్షలకు చేరుకుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని వివరించారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని తెలిపారు.పెద్దగా ఇల్లు నిర్మించుకోవచ్చు : కాస్త ఆర్థిక పరిస్థితి బాగున్న వారు పెద్దగా ఇల్లు నిర్మించుకోవచ్చని రేవంత్ తెలిపారు. తొలి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ దశలో ఎస్సీలు, ఎస్టీలు, ట్రాన్స్‌జెండర్లు, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఐటీడీఏ ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించి ఇళ్లు కేటాయిస్తామన్నారు. గోండులు, ఆదివాసీలకు కోటాతో సంబంధం లేకుండా ఇళ్లు ఇస్తామన్నారు. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిందని మండిపడ్డారు. వేలాది ఇళ్లను పూర్తి చేయకుండా ఎక్కడికక్కడ వదిలేశారని దుయ్యబట్టారు. అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని తాము పూర్తి చేస్తున్నామని తెలిపారు. దీనికోసం ఇటీవల రూ.195 కోట్లు విడుదల చేశామని తెలిపారు.ఫామ్‌హౌజ్‌లపై మాత్రమే కేసీఆర్ దృష్టి..కేసీఆర్ తనకు అవసరమైన ప్రగతిభవన్‌ను, వాస్తు కోసం సచివాలయాన్ని కూలగొట్టి కొత్త దాన్ని వేగంగా నిర్మించారని విమర్శించారు. దాంతోపాటు ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను వేగంగా నిర్మించుకున్నారని, కానీ పేదల ఇళ్లు పూర్తి చేయలేకపోయాని విమర్శించారు. గజ్వేల్, జన్వాడ ఫామ్‌హౌజ్‌ల నిర్మాణంపై మాత్రమే కేసీఆర్ దృష్టి పెట్టారన్నారు.ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ :మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక చేయనున్నారు.

## విద్యారంగంలోనే ఎక్కువ మందికిది ఉపాధి లభిస్తుంది...

### మోటివేషనల్ స్పీకర్ ఎండి నవాబ్ పాషా,

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

విద్యారంగంలోనే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని మోటి వేషనల్ స్పీకర్ మొహమ్మద్ పాషా తెలిపారు. తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్సి విద్యార్థులకు గురువారం మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. సందర్భంగా పాషా మాట్లాడుతూ చదువుకు డబ్బు ఆటంకం కాదని డబ్బు లేని వారు కష్టపడి చదివి ఉన్నత శిఖరాల చేరిన వారందరూ ఉన్నారన్నారు ఉదాహరణకు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఉదాహరణగా చూపించారు. ఆక్రో బడ్స్ ద్వారా తేలికగా గుర్తించుకోవచ్చు అన్నారు. సినిమా క్రీడా రంగాలలో అవకాశాలు తక్కువగా ఉంటాయని విద్యా రంగంలోనే ఎక్కువ ఉపాధి లభిస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళిక చదువుకొని ఉజ్జల భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలనిపించారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా మీ లక్ష్యాలను తేలికగా చేరుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రమేష్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు సన్మానించారు.







## మహాలక్ష్మి"తో ప్రభుత్వం మహిళలను ఆదుకుంటోంది..

### డిప్యూటీ మేయర్ శ్రీమతి ఫాతిమా జోహార
### ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం నిరాటంకంగా కొనసాగడం మహిళల పట్ల ప్రభుత్వానికున్న గౌరవం...
### ఉమ్మడి ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్




**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**

మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం... గత సంవత్సర కాలంగా నిరాటంకంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కొనసాగించడం ప్రభుత్వం మహిళలను ఆదుకోవడమేనని ఖమ్మం డిప్యూటీ మేయర్ శ్రీమతి ఫాతిమా జోహార అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఖమ్మం రీజియన్ పరిధిలో ఖమ్మం కొత్త బస్టాండ్ నందు గురువారం ఏర్పాటుచేసిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పట్టణ డిప్యూటీ మేయర్ శ్రీమతి ఫాతిమా జోహార పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికీ ఆధార్ గుర్తింపుతో పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం నీరాటంకంగా కొనసాగడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ సరి రామ్ మాట్లాడుతూ... ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం నిరాటంకంగా కొనసాగడం మహిళల పట్ల ప్రభుత్వానికున్న గౌరవం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకొని 3856.40 కోట్ల రూపాయలు ఆదా చేశారన్నారు. అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4.28 కోట్ల మంది మహిళలు ప్రయాణించి 208 కోట్ల రూపాయలు ఆదా చేశారన్నారు. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఏడాది కాలంలో 1389 కొత్త బస్సులను తీసుకురావడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కోసం ప్రత్యేకంగా 822 నూతన బస్సులను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. అన్ని బస్ స్టేషన్ లో ఉచిత టాయిలెట్ల సదుపాయం, మహిళల కోసం టాయిలెట్ బాక్స్, అదనంగా కుర్చీలు, ఫ్యాన్లు, వాటర్ కూలర్స్ ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రయాణికులు మాట్లాడుతూ... మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని దీని ద్వారా కొంత డబ్బును ఆదా చేసుకోగలుగుతున్నామని, ఉచిత ప్రయాణాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, మధిర డిపో మేనేజర్ శంకర్ రావు, పర్సనల్ మేనేజర్ జీఎస్ నారాయణ, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, మెడికల్ ఆఫీసర్ సాయిసుష్మ, అసిస్టెంట్ మేనేజర్లు, రామయ్య, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, విజిలెన్స్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం..

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**



వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -1 ఫీడర్ లో మరమ్మతుల కారణంగా మధిర రోడ్ లో ఉన్న, సైదులు స్వామి గుడి, %ూజ షవ్రీ్ుఖితీవ% కళాశాల, కమ్మ వారి కల్యాణ మాటపం పరిసర ప్రాంతంలో ఉదయం 09.30నుండి 12.30 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా విద్యుత్ శాఖ మండల అధికారి పి. సుందర్ కుమార్ తెలిపారు.

కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ సుందర్ కుమార్ కోరారు.

## ట్రైనీ ఎస్ఐ కందుకూరి సోనీని సన్మానించినకల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు



**జనగామ జిల్లా /రఘునాథ పల్లి /( అక్షరం న్యూస్) డిసెంబర్ 05 :**

రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ లో ట్రైనీ ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన కందుకూరి సోని గౌడుని గురువారం రోజున కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చం తో ఘనంగా సన్మానించారు... అనంతరం వారు మాట్లాడుతూనిరుపేద కుటుంబంలో పుట్టి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి వన్నెతెచ్చిన... కందుకూరు సోని గౌడ్ అన్నారు, ఎంతో కష్టపడి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ట్రైన్ ఎస్సై సోనీ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్, బండపల్లి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు బాల్నే భిక్షపతి, బుర్ర లక్ష్మి నారాయణ, బాల్నె రాజయ్య, బస్వగాని మహేందర్, బైరాగొని వెంకటయ్య, బుసిగంపల సమ్మయ్య, పనమైన వెంకటేష్ గౌడ్, కుర్ర రాజు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ - 05(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన కొత్త పల్లి దేవవ్వ, వెంకటభాస్కర్.గంధం యాదవ్వలకు చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.97 వేలు మంజూరయ్యాయి వాటిని లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకం వల్ల పేదలకు ఎంతో ఆర్థిక మేలు జరుగు తుందన్నారు.నిరుపేద ప్రజలు సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలన్నారు. లబ్ధిదారులు సీఎం రేవంత్ రేడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేశారు .ఈ కార్యక్రమంలో కనమెని శ్రీనివాస్ రేడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వంగ మోహన్ రెడ్డి, తీనేటి రాంరెడ్డి, ఎక్కల్దేవి మహేష్, గంత సాయికుమార్, వెంకట రాజు, సోషల్ మీడియా అధ్యక్షుడు యారటి భరత్, బంటు దేవేందర్ మాదాసు చందు, యారెటి మహేష్, తాటిపల్లి భాను, బరిగల సాయి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 5/అక్షరంన్యూస్:(**

పపంచవికలాంగుల దినోత్స వాన్నిపురస్కరించుకొనిరాజీవ్ విద్యా మిషన్ భవిత ఎల్లారెడ్డి శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో ప్రకాష్ తన చేతుల మీదుగా బ హుమతులను ప్రదానం చేశారు ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు

## వివాహ వేడుకలకు హాజరైన వడ్డేపల్లి




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 5/అక్షరం న్యూస్:**

ఎల్లారెడ్డి పట్టణకేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది మాజీ జెడ్పి టిసి సాయి ప్రకాష్ దేశ్ పాండే కూతురు వి వాహ వేడుకలకు ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి హాజరై నూతన వధూవరు లనుశుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణ వ్యయం, వివరాలేంటి..?

### లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
### లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్రమంత్రి గడ్కరీ

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**



ఖమ్మం: తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న.. జాతీయ రహదారుల ప్రస్తుత నిర్మాణ పరిస్థితి ఏంటని.. కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల వివరాలు ఏంటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభ లో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. గురువారం ఈ మేరకు మాట్లాడగా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రివర్యులు నితిన్ గడ్కరీ సమాధానమిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా అవసరాల మేరకు.. పూర్తి స్థాయిలో రోడ్లు, జాతీయ రహదారుల నిర్మాణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల సహకారం తో పాటు కేంద్ర ప్రభుత్వం.. 2024-25 సంవత్సరము వరకు రూ. 4, 494కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణ పనులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రుద్రంపూర్ - భద్రాచలం సెక్షన్ పనులు, ఇంకా వివిధ ప్రాంతాల్లో.. హైదరాబాద్- భూపాలపట్టణం రహదారి పనులు, మహబూబ్ నగర్ - చించోలి రహదారి విస్తరణ పనులు.. తిరుమలగిరి - సూర్యాపేట రోడ్డు విస్తరణ ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్నీ..సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని వివరించారు.

# జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదు

## రెండు లక్షల రూపాయలు లోపు పూర్తి అనే ప్రభుత్వ ప్రకటన మోస పూరితం..

## రైతు రుణమాఫీ పై నేటి నుంచి రైతు పోరు బాట ..తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:- జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. గురువారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ప్రక్రియ పూర్తి యినట్లు గా ప్రకటన చేయటం రైతులను మభ్య పెట్టేందుకు అని అన్నారు, ఖమ్మం డిసిసిబి పరిధిలో 80 వేల మందికి పైగా రైతుల రుణమాఫీ చేయకుండా పూర్తి ఎలా అవుతుంది అని అన్నారు , నవంబర్ 30 రైతు విజయోత్సవ సభ లో విడుదల చేసిన మూడు వేల కోట్ల రూపాయల్లో ఒక రూపాయి కూడా ఇంకా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయలేదు అన్నారు. వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు కనీసం నాలుగు విడత రుణమాఫీ జాబితాలో పేర్ల వివరాలు కూడా రైతులకు చెప్పె పరిస్థితి లేదని అన్నారు.ఆధార్ కార్డ్ బ్యాంకు ఎకౌంటు అనుసంధానం లో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతులు పేర్లు, ఆధార్ కార్డు లో ఉన్న పేరు సరిపోల్చ లేదని టెక్నికల్ సమస్యలు పేరుతో వేలాదిమంది రైతులు రుణమాఫీ చేయలేదు అన్నారు, బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకు రుణమాఫీ చేయలేదని అన్నారు రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదని అన్నారు . రుణమాఫీలో సమస్యలకు బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారుల తప్పిదం గా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పుకోవాలని చూస్తుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు, రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుంచి జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో రైతు సర్వే, ఆందోళన వారం రోజులు పాటు కొనసాగిస్తాం అన్నారు. రైతులనుంచి వివరాలు సేకరణ పూర్తి చేసి పోరాటం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది, రైతులు పోరాటం లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చింది ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, ఎస్ కె మీరా,బిక్కసాని గంగాధర్ , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో గాయత్రి హెూమం...

**ఖమ్మం/ వైరా డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**
వైరా సాయిబాబా మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గాయత్రి పరివార్ వారిచే గాయత్రి హెూమం ఎనిమిదో తారీకు ఆదివారం ఉదయం 9 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు అను మోలు భాస్కరరావు తెలిపారు. పాల్గొనే దంపతులువారి పేర్లను గోత్రం చరవాణినెంబర్లకు నమోదు చేసుకోగలరనితెలిపారు హెూమం లో పాల్గొనే భక్తులకు ఉచితంగా పూజా సామాగ్రి అందించబడుతుందని తెలిపారు.అనుమోలు భాస్కరరావు 99636 57585 లగడపాటి బోస్ 9290 733215 మాదినేని దుర్గా ప్రసాద్ 8519949 266 తల్లపురెడ్డి గోపాల రెడ్డి 99850 71537 నల్లమోతు వెంకటేశ్వరరావు 95026 43959 సంప్రదించగలరని తెలిపారు.



# కొమ్మన చినబాబుకి ఘన నివాళి అర్పించిన..

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి




**ఖమ్మం/వైరా డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**
సిపిఎం పార్టీ సానుభూతిపరుడు, ఐద్వా నాయకురాలు కొమ్మన అరుణ భర్త కొమ్మన చినబాబు ఆపార్టీకి అందించిన సేవలు శ్లాఘనీయమనివైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాణోత్ చంద్రావతి అన్నారు.గురువారం వైరా లో జరిగిన దశదినకర్మకు హాజరై చినబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణ అర్జున్ రావు, మద్దెల రవి, మూడో వార్డ్ కౌన్సిలర్ ఏదునూరి పద్మజా శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, మాటపోతుల సురేష్, గుజ్జర్లపూడి దేవరాజ్, నందిగా మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతియ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ కు ఎంపికయ్యాన భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు.......

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**
అథ్లెటిక్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్వర్యంలో ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేస్వర , కళింగ స్టేడియం లో ఈ నెల 7 వతేది నుండి 11 వరకు జరగనున్న జాతియ జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ కు తెలంగాణ రాష్ట్రం తరుపున ప్రాతినిథ్యం వహిస్తున్న భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 8 ఎంపీక్యయారని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన సక్ .అమ్రిన్ ,శ్రీ విద్య దొర ,శ్రీ తేజ ,కొత్తగుడెం కు చెందిన వేదశ్రీ ,ఎం.సంగీత ,ఎం.ఇందు ,పాల్వంచకు చెందిన అభినవ నాయక్ ,కాచినపల్లి కి చెందిన పి .కరుణ ఎంపికయారుఅని ,ఈ సందర్భముగా జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్చులు డాక్టర్ జి .యుగంధర రెడ్డి జాతియ పోటీలకు ఎంపికయ్యాన ఆథ్లెట్లు ను మరియు అథ్లెటిక్ కోచ్ లు పి .నాగేందర్ ,జె.నాగరాజు , జన్ను గిరి ప్రసాద ,మల్లికార్జును లను అభినందించారు .



# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రంజాన్ నరేష్



?
**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -05(అక్షరం న్యూస్ )**
గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ ఈసారి మండల యూత్ కమిటీ నియామకాన్ని ఆన్లైన్ సభ్యత్యాలను చేపించి ఆన్లైన్ పద్ధతిలోనే మండల కార్యవర్గాన్ని ఎన్నుకునే అవకాశం ఏర్పరిచారు. ఇందులో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సాధారణ ఎన్నికలను తలపించే విధంగా సభ్యత్వ నమోదుకు పోటీపడ్డారు. ఇలా ఆన్లైన్ పద్ధతిలో జరిగిన ఎన్నికలలో ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా నరేష్ ఓట్లతో కాంగ్రెస్ యూత్ మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి యువతను పార్టీకి మరింత చేరువ చేస్తానని అన్నారు.యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వెన్నంటి నడిచి విజయము లో భాగస్వాములైన సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, గ్రామ శాఖ అధ్యక్షులకు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# రేవతి, ఆమె కుమారుడు మృతికి కారణమైన

## అల్లు అర్జున్ పై చర్యలు తీసుకోవాలి...

### ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పిడిఎస్)

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**
నిన్న పుష్ప 2 ప్రీమియర్ షో ప్రదర్శన సందర్భంగా అల్లుఅర్జున్ బాధ్యతరహిత్యంగా వ్యవహరించడం వలన రేవతి అనే మహిళ ఆమె కుమారుడు ప్రాణాలు కోల్పోయారు. అల్లుఅర్జున్ పై అభిమానంతో థియేటర్ కి వచ్చిన ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయారు. భారీ స్థాయిలో అభిమానులు ప్రీమియర్ షో కు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అల్లుఅర్జున్ %ం% మూవీ టీమ్ దానికి భిన్నంగా వ్యవహరించి షో కి రావడం వలన తొక్కిసలాట జరిగి రెండు నిండు ప్రాణాలు పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారు.ప్రభుత్వం విచ్చలవిడిగా తండుకోవడం కోసం సినిమా టికెట్ల రేట్లను 3వేలకు పైగా పెంచి పేద మధ్యతరగతికి చెందిన సినిమా అభిమానులను రోడ్ల పాలు చేస్తున్నారు. భారీ స్థాయిలో అంచనాలు ఏర్పాటు చేసి సినిమా మీద పెట్టిన పెట్టుబడులను సొమ్ము చేసుకోవడం కోసం, భారీగా లాభాలను ఆర్జించి జనం సొమ్మును దండుకోవడం కోసం విపరీతమైన ఆసక్తి చొప్పించారు. వారు అలా చేయడం మూలన అభిమానుల భారీ స్పందనతో తొక్కిసలాట చోటు చేసుకుంది. సినిమాలకు వినోదం కోసం వచ్చే అభిమానులకు విషాదాలను మిగిల్చే విధంగా చేస్తున్నారు.నిత్యం విద్యారంగ సమస్యలపై, ప్రజా సమస్యలపై నిరసన, ఆందోళన కార్యక్రమాలకు ఆంక్షలు, ఆటంకాలు విధిస్తున్న ప్రభుత్వం నేడు అల్లు అర్జున్ కు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నిస్తున్నాం. జనం గుమికూడుతే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని చెప్తారు. నిన్న అల్లు అర్జున్ అర్ధరాత్రి తన వ్యక్తిగత లాభం కోసం వస్తే బందోబస్తుతో ఎలా స్వాగతం పలుకుతారో చెప్పాలన్నారు. సామాన్య ప్రజలను దోపిడీ చేయడం కోసం దోపిడీదారులు సినిమాలు తీయడం దానికి ప్రభుత్వం ప్రత్యేకమైన జీవోలు తీసుకొచ్చి టికెట్ల రేట్లు పెంచడానికి అవకాశం ఇవ్వడం వెనకాల ఉన్న అంతర్యం ఏంటన్నారు. వీరి కుట్రబుద్ధులను ప్రజలు, విద్యార్థులు, యువతి, యువకులు అర్థం చేసుకోవాలన్నారు.రేవతి ఆమె కుమారుది మృతికి కారణమైన అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప 2 సినిమా ప్రదర్శనను నిలిపివేయాలని ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# అనుమతి పేరుతో అడ్డుకోవడం విడ్డూరం

## సమస్యలు లేకుంటే నిర్బంధాలెందుకు?

## గురుకుల సందర్శన...పై కేటీఆర్ సేన ఫైర్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -05(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి సందర్శన చేయడానికి వెళ్లారు.
ప్రిన్సిపాల్ నిబంధనలు పేరిట అనుమతులు లేవని తెలియచేయడం తో , ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన ద్వారము ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు విషయమై ఎంఈఓ ఫోన్ చేసి మాట్లాడితే ఎవరిని కూడా అనుమతించొద్దని మాకు ఆదేశాలు ఉన్నాయిని వారు తెలిపారు ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడుతూ
అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల సందర్శన వస్తే అనుమతి ఇస్తాలేరని మండిపడ్డారు
పిల్లల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం బట్టబయలు కాకుండా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని ఎవరిని కూడా గురుకులాల సందర్శన చేయకుండా ఆరాచకపు పాలన చేస్తుందని,అన్నారు విద్యాశాఖ మంత్రి లేకుండా విద్యా వ్యవస్థ సర్వనాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కారు తీరును తీవ్రంగా ఖండించారు . గురుకులాలలో పిల్లలు రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడిందని పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వారు అన్నారు. అనంతరం శీలం స్వామి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలని వెయ్యి గురుకులాలు ప్రారంభించి ఆ స్కూలను ఉన్నతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ గారిది అయితే అదే పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ పిల్లల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందడం లేదని.. గురుకులాలు బాగయ్యే వరకు సమస్యలపై ఉద్యమిస్తామని ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరు దిలీప్, మండల ఇంచార్జి గాడిచర్ల భరత్, మండల ఉపాధ్యక్షులు కరెడ్ల మల్లారెడ్డి, ఆంజనేయులు, జహంగీర్, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# అరెస్ట్ అప్రజాస్వామికం

## మాజీ మంత్రి హరీష్ రావు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండించిన...

### భారత రాష్ట్ర సమితి ముస్తాబాద్ మండల అధ్యక్షులు

### సురేందర్ రావు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -05(అక్షరం న్యూస్ )**
ఒక యువ ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు గ అరెస్టు చెయడం అప్రజాస్వామికం అని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కదూఅని,,ప్రజ స్వామ్యంలో ఒక ఎమ్మెల్యే ఫోన్ ట్యాపింగ్ చెయడందురదుష్టకరంఅన్నారు. ముఖ్య మంత్రి పాలన పైన దృష్టి పెట్టాలి కాని పాలన చేతగాక ప్రతిపక్ష నాయకుల పైన అక్రమ కేసులు పెట్టించి అరెస్టు చెయడం అప్రజాస్వామికం అన్నారు .మీ అరెస్టులకు బెదిరింపులకు బీ ఆర్ ఎస్ పార్టీ బయపడదు అని హెచ్చరించారు మీరు ఇచ్చిన హామీలు నెరవేరేవరకు ప్రజ క్షేత్రంలో ప్రశ్నిస్తామని అన్నారు.అరెస్టు చేసినా మా నాయకులను వెంటనె విడుదల చెయాలి రాష్ట్ర బిఆర్ ఎస్ కార్యకర్తలు మొత్తం మా నాయకుల కోసం పొరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహా రెడ్డి మాజీ జిల్లా కో ఆప్షన్ సర్వర్ బాయ్ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్ ,నాయకులు మల్లేశం, భరత్, అన్వర్, స్వామి, కోడె శ్రీనివాస్, శేఖర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత గుండా ఉత్తరారెడ్డి మృతి ..



**నివాళులు అర్పించిన వివిధ రాజకీయ పార్టీల నేతలు..**
**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 5 (అక్షరంన్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుండా రఘురామ్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హైకోర్టు న్యాయవాది గుండా కరుణాకర్ రెడ్డి తండ్రి బీరోలు గ్రామ కాంగ్రెస్ నేత గుండా ఉత్తరరెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఐక్యరాజ్యసమితి మాజీ రాయబారి కంచర్ల ధర్మారెడ్డి పీపుల్స్ వార్ మాజీ రాష్ట్ర కార్యదర్శి సుదర్శన్ ఆలియాస్ శ్రీరాములు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ అన్నం ఫౌండేషన్ అధినేత శ్రీనివాసరావు ఎలువారి గూడెం మాజీ సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ జిల్లానాయకులు మందడి ఇజ్రాయిల్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మట్టపల్లి చంద్రారెడ్డి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ తుళ్లూరు నాగేశ్వరరావు వై అరుణ రెడ్డి మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ముల్కురి శ్రీనివాస్ రెడ్డి మాల మహానాడు జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు న్యాయవాది రెంటాల ఆనంద్ మాల మహానాడు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కమటం లక్ష్మణ్ పేరం వీరభద్రం ఉపాధ్యక్షుడు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఉత్తరరెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారులు రఘురాం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి హైకోర్టు న్యాయవాది కరుణాకర్ రెడ్డి ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపేందర్ .షేక్.కరీం.మాజీ సర్పంచ్ లింగన్న కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ అరెస్టుల

**మాజీ మంత్రి హరీష్ రావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం...పరమేశ్వర్ పాటిల్..**



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 5 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేధపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్. పాత్రికేయులతో మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఆపకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి ఏడాది పూర్తయిన ప్రజా సంక్షేమంపై దృష్టి పెట్టకుండా, పోలీస్ వ్యవస్థను అడ్డుగా పెట్టుకుని అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావు పై ఫిర్యాదు చేస్తే కేసులను బనాయిస్తూ అరెస్టు చేయడం ఏంటని. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనీ రానున్న రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన పని చేయవలసిన బాధ్యత ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పై ఉందనే విషయాన్ని పాలకులు గ్రహిస్తే మంచిదనీ ఆయన అన్నారు. సర్కార్ పనితీరును ఎండగడితే పోలీసులతో బెదిరిస్తూ ఇష్టానుసారంగా అరెస్టులకు పాల్పడడం దేనికి నిదర్శనమో వారికే తెలియాలి అని అన్నారు. అరెస్ట్ ల మీద పెట్టిన శ్రద్ధ. ఆరు గ్యారెంటీల మీద పెడితే బాగుండును అని అన్నారు.

## కాంగ్రెస్ యూత్ ఎన్నికలో గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపిన టీజీఐడిసి మాజీ చైర్మన్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 5 / అక్షరం న్యూస్

యూత్ కాంగ్రెస్ ఎన్నికలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మహమ్మద్ వసీం మరియు సంగారెడ్డి జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శిగ ఎన్నికైన గోవర్ధన్ రెడ్డి వీరిద్దరికీ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో పూలమాలలతో సత్కరించిన టీజీఐడిసి మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పటు యువనాయకులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు దామోదర రాజనరసింహా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 5 / అక్షరం న్యూస్

మంత్రివర్యులు దామోదర రాజనరసింహా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా కి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని వారి స్వగృహంలో మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి పుష్పగుచ్చమిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 5 / అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య,కుటుంబ సంక్షేమం,శాస్త్ర మరియు సాంకేతిక శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిజిఐడిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల రెడ్డి పూలమాలల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని మీ నియోజకవర్గానికి మీరు చేస్తున్న మంచి పనులను కొనసాగించడానికి వీలుగా దేవుడు మీకు శక్తిని, మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు మొబైల్ యాప్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.**

హైదరాబాద్/ 5 డిసెంబర్/ అక్షరం న్యూస్: తెలంగాణలో అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతోనే ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను జోడించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం ప్రత్యేకంగా యాప్ రూపొందించినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఆత్మగౌరవంతో బతకాలన్నది ప్రతి ఒక్కరి కల. అందుకే ఇదొక పండుగ సందర్భం. ఇండ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని వారు తెలిపారు. పేదల చిరకాల కోరికని దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్ల కల సహకారం కానుందన్నారు. దానితో పాటు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చెయ్యబోయే తెలంగాణా తల్లి విగ్రహ ఏర్పాటు



పనులను పరిశీలించారు.

# ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని





- వైద్యులు, వైద్య సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం.
- అస్తవ్యస్థంగా ఉన్న రికార్డుల నిర్వహణపై అసంతృప్తి.
- ప్రభుత్వ వైద్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తే కఠినచర్యలు తప్పవు.
- వైద్య సిబ్బంది పనితీరుపై విచారణకి ఆదేశిస్తా.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం /5 డిసెంబర్/ అక్షరం న్యూస్ : కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇతర ఆస్పత్రులకు, ల్యాబులకు పంపిస్తూ ఆస్పత్రిని రిఫరల్ ఆస్పత్రిగా మార్చివేశారని రోగులు, రోగుల బంధువుల నుంచి పలు ఫిర్యాదులు అందటంతో స్పందించిన ఎమ్మెల్యే ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. 39 మంది వైద్యులకు గాను 12 మంది వైద్యులు మాత్రమే విధులకు హాజరుకావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరు రిజిష్టరు నిర్వహణలో లోపాలను గుర్తించి సూపరింటెండెంటును మందలించారు. ఈ సందర్భంగా అయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య వ్యవస్థ అస్తవస్థానంగా మారిందని, వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. పర్యవేక్షణ లోపంతో సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని దీన్ని సహించేదిలేదన్నారు. వైద్య సేవల్లో జరుగుతున్న లోపాల కారణంగా ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులసంఖ్య ఘననీయంగా తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రుల్లో నిఘా విభాగం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది కొరతపై ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను భ్రష్టుపట్టించే చర్యలను సహించబోనని, సిబ్బంది పనితీరుపై విచారణకు ఆదేశిస్తానని చెప్పారు. ప్రభుత్వ వైద్యశాలల బలోపేతం, కొత్తగూడెం జిల్లా ఆస్పత్రి, పాల్వంచ ఆస్పత్రి, రామవరం మాతాశిశు ఆస్పత్రి, మెడికల్ కళాశాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని చేరువచేసేవిధంగా నిరంతరం కృషి చేస్తానని, ఇకముందు తరచూ ఆస్పత్రులను పర్యవేక్షిస్తానని తెలిపారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, టిజిఎస్ జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల రమేష్, పల్నాటి ప్రశాంత్, కె జోసెఫ్ తదితరులు వున్నారు.

## ప్రజాపాలనలో ఆర్టిసి సేవలు భేష్..

**తొలి పథకానికి అపూర్వ స్పందన సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి.**

**శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 5 డిసెంబర్/ అక్షరం న్యూస్: ప్రజాపాలన నిర్వహణలో ఆర్ టిసి సేవలు భేష్ అని, ప్రభుత్వం, అధికారంలోనికి వచ్చిన తర్వాత చేపట్టిన తొలిపథకం ఇదే కావడం, ఆ పథకానికి అపూర్వ స్పందన రావడానికి సిబ్బంది కృషి అమోఘమని కొత్తగూడెం ఎంఎల్ కూనంనేని సాంబశివ రావు అన్నారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం కొత్తగూడెం ఆర్టిసి డిపో ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 9వ తేదిన మహిళకు ఉచిత బస్ రవాణా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ పథకానికి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. ఈ పథకం అమల్లోనికి వచ్చిన తర్వాత ఆర్టిసి లాభాల బాటపట్టిందన్నారు. ఎన్నో ఏళ్లుగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఆర్టిసి ప్రస్తుత ప్రగతి పరుగులు తీస్తోందన్నారు. ఈ పథకంలో భాగంగా మహిళకు ఉచితంగా ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో రాష్ట్రం మొత్తం పర్యటించవచ్చని అన్నారు. ఇళ్లకే పరిమితమైన మహిళలు నేడు ఉద్యోగ, ఉపాది రంగాల వైపు దృష్టి సారించేందుకు కృషి చేస్తున్నారని, స్త్రీ శక్తి మరింతగా వినియోగంలోనికి వచ్చిందన్నారు. కుటుంబాల్లో అనుబంధాలు కూడా పెరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, బంధువుల ఇళ్లకు పెద్ద ఎత్తున రాకపోకలు పెరిగాయని, దైవదర్శనాలకు ప్రజలు అధిక సంఖ్యలో వెలుతున్నారని చెప్పారు. పథకం అమలులో ఆర్టిసి సిబ్బంది పనితీరు బాగుందని, అదే క్రమంలో సిబ్బంది ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని, చిన్నచిన్న లోపాలు తారసపడినప్పుడు సరిదిద్దుకుంటూ ప్రభుత్వ ప్రతిష్టను మరింతగా పెంచాలన్నారు. అనంతరం ఆర్టిసి కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్టిసి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, కొత్తగూడెం డిఎం రవీంధర్ గౌడ్, భద్రాచలం డిఎం తిరుపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాపా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ంభవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమి అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమి అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ అన్నారు రైతు వేదిక అనాజిపురం లో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవం 05 డిసెంబర్ 2024 నా మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన

సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ అధిక రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వాడకంతో నేల జీవరాసులు నష్టపోతున్నాయి, భవిష్యత్తు తరాలకు సారవంతమైన భూమిని అందించడానికి మనమంతా కృషి చేయాలని పచ్చిరొట్ట ఎరువుల అనగా జీలుగా,జనుము, పెల్లి పెసర వేసుకొని సారవంతతను పెంచుకోవచ్చని, అలాగే రైతులు వేసే పంటలకు వ్యవసాయ భూమిలో ఏ పోషకాలు ఎంత ఉన్నవి అని నిర్ధారించుకోవడానికి భూసార పరీక్ష చేసుకోవాలని చెప్పారు అలాగే మట్టి నమూనా సేకరణ విధానం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే.మురళి అలాగే అనాజిపురం రైతులు పాల్గొన్నారు ప్రపంచ మృత్తిక దినోత్సవం ను పెన్ పహాడ్ లోనే అన్ని క్లస్టర్లలో ఆయా వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించడం జరిగింది అని ఆయన తెలిపినారు...

## డ్రగ్స్ సైబర్ నేరాల పై అవగాహన సదస్సు



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం ఆకు పాముల గ్రామ పరిధిలో ఉన్న బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరలపైన గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై పోలీస్ కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా మునగాల ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ సంప్రీత్ సింగ్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గంజాయి, డ్రగ్స్, మత్తుమందులు, గుట్కా పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళ్యాణ్ బృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య, గురు లింగం, కృష్ణ, చారి, నాగార్జున మరియు విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన పై విజయోత్సవల సాంస్కృతిక సారధి కళాయాత్ర



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

సూర్యాపేట జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ వారి పర్యవేక్షణలో తుంగతుర్తి కేంద్రంలో. సంగేం. సింగారంతండా. రావులపల్లి. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో. తాసిల్దార్ దయానందం. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ. స్థానిక ఆర్ ఐ డి .గ్రామపంచాయతీ సెక్రటరీలు. శేఖర్. జగదీష్. శ్రీనివాస్. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపాంగి రాధ. మల్లెపాక శిరీష . గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఎమర్జెన్సీ ని తలపిస్తున్న కాంగ్రెస్ పరిపాలన మాజీ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

%రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలన చూస్తుంటే ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఎమర్జెన్సీ రోజులే గుర్తు వస్తున్నాయి అని పెన్ పహాడ్ మాజీ జడ్పీటీసీ మామిడి అమిత అంజయ్య అన్నారు గురువారం మండలంలోని అనంతారం గ్రామంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసినందున నేడు హైదరాబాద్ లో ని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లి న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామికంమని ఇది రజాకార్ల పాలన కంటే దారుణమైన పాలన అని. అక్రమ అరెస్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి మాజీ మంత్రులు హరీశ్‌రావు,జగదీష్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని మామిడి అనిత డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు పొదిలా నాగార్జున.బి.ఆర్ ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్.బి.ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిటేపు నారాయణ రెడ్డి. దండెం పల్లి సత్యనారాయణ గౌడ్. పాల్గొన్నారు

## ఘనంగా అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ వేడుకలు



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

అనంతగిరి మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు కర్మేలు ప్రార్థన మందిరము నందు పాస్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ రాజేష్ అధ్యక్షతన ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిషప్ దుర్గం ప్రభాకర్ బైబిల్ సందేశకులుగా పాస్టర్ ప్రశాంత్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య క్రీస్తు యొక్క ప్రేమను దయలత్వాన్ని అవాలంభించాకోవాలని అన్నారు అయన మానవాలి కి చేసిన ప్రాణ త్యాగాన్ని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి వచ్చిన భక్తులకు అందచేశారు . పాస్టర్ రాజేష్ పాల్గొన్న భక్తులందరికీ ప్రేమవిందు ఇచ్చి గౌరవించారు ఇంకా ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ యమ్ సుందర్రావు అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ నాయక్,కోదాడ మండల ప్రెసిడెంట్ శాంతవర్ధన్, ఏసురత్నం అనంతగిరి మండల కమిటీ సభ్యులు శామ్యూల్ ఆనంద్ రావిపాల్ ,హరిగోమ్స్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## చేనేత పద్మ సమైక్య జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు గోవిందరావు నియమించారు



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

చేనేత పద్మ సమైక్యరిజిస్ట్రేషన్ నెంబర్ 946/2024 తేదీ గురువారం. నియామక ఉత్తర్వులు. హైదరాబాద్. విడుదలచేనేత పద్మ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు కొండ రామ మోహన్ నేత ఆదేశానుసారం మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరందాస్ వేణుగోపాల్ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన బొడ్డు గోవింద రావు గత కొన్ని సంవత్సరాలుగా చేనేత సంఘాల్లో వివిధ హోదాల్లో పనిచేసినటువంటి అనుభవం ఉండటంవల్ల సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా ఇవ్వటం జరిగింది. ఇట్టినియామకం తక్షణమే అమల్లోకి వస్తుంది. కావున వారు చేనేత పరిరక్షణ కోసం పద్మశాలి జాతి చైతన్యం కోసం కృషి చేస్తారని అలానే పద్మశాలీల అందరిని కలుపుకొని పోయి పని చేస్తారని ఆశిస్తున్నాము. మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండ రామమోహన్ నేత రాష్ట్ర అధ్యక్షులు తిరందాసు వేణుగోపాల్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. పాల్గొన్నారు

## సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో నాసా ప్రాజెక్టకు సంసిద్ధమవుతున్న విద్యార్థులకు నాసా కిట్లను గురువారం అందజేసి మాట్లాడారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చదువుతూ ప్రయోగాలు చేయడం వల్ల విషయ పరిజ్ఞానం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. డీన్ నాసా ఇంచార్జ్ ఎరగాని సాయి కృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలిస్ ట్రాక్టర్ పై రైతులకు అవగాహన



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

పెన్ పహాడ్ మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో సోలిస్ యానిమర్ లిమిటెడ్, కంపెనీకి సంబంధించిన సూర్యాపేట డీలర్ సంగీత్ రెడ్డి ఆధ్వర్యంలోడెమో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఇతర ట్రాక్టర్ల కంటే సోలిస్ కంపెనీ ట్రాక్టర్ వాడడం ద్వారా మైలేజ్, పికప్ విషయంలో మెరుగైన లబ్ధి పొందుతారని అన్నారు.అనంతరం మిగతా ట్రాక్టర్లతో సహా దిగుబడి పొలాలలో రైతుల ఎదుట వారి ట్రాక్టర్ తో దుక్కిదున్ని చూపించడం జరిగింది. అనంతరం రైతులకు భోజనం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన రైతులకు కంపెనీవారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన కోపరేటివ్ బ్యాంక్ వెంకటయ్య




చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం.

హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సంఘ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి అధ్యక్షతన సంఘము నందు స్టాఫ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కొదమగుండ్ల వెంకటయ్య గారు 30.11.2024న ఉద్యోగ విరమణ పొందిన కారణముగా వారికి సంఘము తరుపున సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సంఘ సభ్యులు తాళ్ళ రామకృష్ణ రెడ్డి పోరెడ్డి పద్మ రాంరెడ్డి దేవులపల్లి శంకరాచారి తాళ్ళ సురేష్ రెడ్డి కట్టా సత్యనారాయణ రెడ్డి నూకల వెంకట్ రెడ్డి వేముల జయమ్మ ప్రాంచీస్ కుసుమ శేఖర్ రెడ్డి సపావత్ భీక్య నాయక్ మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి సరిత నగేష్ సహకార సంఘం సీఈఓ శ్రీనివాస్ ,రామచంద్రారెడ్డి సిబ్బంది నాగేష్ వెంకటేష్ రైతులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

కోదాడ మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఉప్పుల మల్లయ్య యాదవ్ కుమారుని వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులనుఆశీర్వదించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుల మధు యాదవ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్స్ మల్సూర్, టబిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గ%శీ% యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ భాయ్ కి ఘన సన్మానం



హైదరాబాద్డిసెంబర్ 5 ( అక్షరం న్యూస్:

యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలలో కోదాడ నియోజకవర్గ%శీ% యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహమ్మద్ అజీమ్ భాయ్ 2,800 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా టిపిసిసి డెలిగేటి లీడర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆధ్వర్యంలో అబ్దుల్ అజీమ్ బాయ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, గెలుపొందిన అజీమ్ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, భారీ నీ టిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో, పార్టీ కొరకు హార్నిశలు కృషి చేయాలని సూచించారు. అనంతరం అజీమ్ మాట్లాడుతూ, ఆన్లైన్ లో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన యువతీ,యువకులకు ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ, తను కోదాడ నియోజకవర్గానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని యువజన కాంగ్రెస్ యువ నాయకునిగా కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు .ఇట్టి కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కొమరగిరి రంగారావు,బాజాన్, మునీర్, ఇమ్రాన్, సూరజ్, షరీఫ్ బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మట్టివార్షిక దినోత్సవం సందర్భంగా విద్యార్థుల అవగాహన కార్యక్రమం

హైదరాబాద్డిసెంబర్ 5 అక్షరం న్యూస్:

ప్రపంచ మట్టి వార్షికదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం గురువారం పెన్ పహాడ్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారి యొక్క మార్గదర్శకత్వంలో మల్లా రెడ్డి యూనివర్శిటీ విద్యార్థులు, జిపిహెచ్ఎస్, పెన్ పహాడ్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఒక సమాచారాత్మక, సంభాషణాత్మక సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయుడు ఎన్.రవి అండతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.

ప్రపంచ మట్టివార్షిక దినోత్సవం సందర్భంగా, విద్యార్థులు పాఠశాలలో ఒక కిచెన్ గార్డెన్ ప్రారంభించారు, ఇది పాఠశాల విద్యార్థుల ద్వారా నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో మట్టికి సంబంధించిన అవగాహన సెషన్ కూడా నిర్వహించారు, దాని ద్వారా విద్యార్థులకు మట్టి యొక్క ప్రాముఖ్యతను మరియు మట్టిని సంరక్షించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సెషన్ తరువాత, విద్యార్థులు వినోదభరితమైన ప్రశ్నోత్తరాలు, క్విజ్‌లో పాల్గొని, తమ జ్ఞానాన్ని పరీక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు:కే. డేలీనా కే. స్నేహ కే. దివ్యశ్రీ పి. కీర్తన వి. లలిత.ఎం. దుర్గశ్రీ డి. హృతిక ఈ కార్యక్రమం విద్యార్థులను మట్టిని సంరక్షించడానికి ప్రేరేపించడం మాత్రమే కాకుండా, ప్రకృతిని సంరక్షించుకునే బాధ్యతను కూడా వారికి నేర్పించింది.

## అభిమానికి క్షమాపణలు చెప్పిన నానా పటేకర్



ఏడాది కిందట జరిగిన ఒక సంఘటనకు సంబంధించి బాలీవుడ్ విలక్షణ నటుడు నానా పటేకర్ క్షమాపణలు తెలిపాడు. నానా పటేకర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా చిత్రం వన్‌వాస్. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నానాజీ. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన గత ఏడాది ఈ సినిమా షూటింగ్‌లో జరిగిన సంఘటనపై క్షమాపణలు తెలిపాడు. కాశీలో ఈ సినిమా షూటింగ్ జరుగుతుండగా.. నానా పటేకర్ దగ్గరికి వచ్చి ఓ అభిమాని సెల్ఫీ దిగాలని చూస్తాడు. దీంతో అసహనానికి గురైన నానా యువకుడి తలపై గట్టిగా కొట్టారు. ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నానాపటేకర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఈ విషయంపై స్పందించిన నానా జరిగిన ఘటనపై పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. యువకుడికి క్షమాపణలు చెప్పారు. ఆరోజు నేను షూటింగ్‌లో ఉన్నాను. అందరూ షూటింగ్‌లో ఉండగా.. అతడు వచ్చి ఫొటో తీసుకుంటుంటే కోపంతో కొట్టాను. అది వివాదం అయ్యింది. అతడు షూటింగ్ టైంలో కాకుండా సాధరణ టైంలో వచ్చి ఉంటే ఫొటో ఇచ్చేవాడిని అంటూ నానా చెప్పుకోచ్చాడు.


## ఆ అమ్మాయిలా పోరాడండి

**నాగచైతన్య వివాహంపై సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్**



అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరిద్దరూ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అయితే, వీరి వివాహం వేళ సమంత పోస్ట్ ఆసక్తికరంగా మారింది. సామ్ సోషల్ మీడియా వేదికగా స్ఫూర్తినింపే వీడియోలు, కొటేషన్‌లూ పంచుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా అలాంటి వీడియో ఒకటి ఇన్‌స్టా స్టోరీస్‌లో తాజాగా షేర్ చేసింది. ఈ వీడియోలో ఒక అమ్మాయి, అబ్బాయి మధ్య కుస్తీ పోటీ జరుగుతోంది. మొదట్లో ఆ అబ్బాయి పూర్తి ఆత్మవిశ్వాసంతో ఆటలోకి దిగుతాడు. చివరికి అమ్మాయి చేతిలో ఓడిపోతాడు. ఈ వీడియో షేర్ చేసిన సామ్.. 'ఈ అమ్మాయిలా పోరాడండి' అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. కాగా, సామ్ గత కొంతకాలంగా గడ్డుపరిస్థితుల్ని ఎదుర్కొంటోన్న విషయం తెలిసిందే. నాగ చైతన్యతో విడాకుల అనంతరం కొద్దిరోజులకే మయోసైటిస్ బారిన పడింది. దాన్నుంచి కోలుకునేందుకు సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చింది. ఇప్పుడిప్పుడే.. మళ్లీ తిరిగి తన వర్క్‌లైఫ్‌లో బిజీగా మారుతుండగా ఇంతలో తన తండ్రి జోసెఫ్ ప్రభు హఠాత్తుగా మరణించారు. మరోవైపు మాజీ భర్త మరో అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర మనోవేదనలో ఉన్న సామ్‌కు నెటిజన్లు మద్దతుగా నిలుస్తున్నారు.

## పుష్ప 2తో ఆల్ ఇండియా హిస్టరీ కొట్టావు : రాంగోపాల్ వర్మ



నేషనల్ అవార్డు విన్నర్, టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పుష్ప ది రూల్'. బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా రష్మిక మందన్నా కథానాయికగా నటించింది. ఇక తెలుగు ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ప్రీమియర్స్ నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ మూవీపై దిగ్గజ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. పుష్ప 2 ది రూల్ సినిమాతో ఆల్ ఇండియా ఇండస్ట్రీ హిట్ ఇచ్చినందుకు అల్లు అర్జున్‌తో పాటు చిత్ర బృందానికి ఆయన అభినందనలు తెలియజేశారు. అల్లు అర్జున్ ఈజ్ మెగా మెగా మెగా మెగా మెగా స్టార్ అంటూ ఆసక్తికర కామెంట్ చేశారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. పుష్ప 2 విడుదలకు ముందుకూడా మెగా కంటే అల్లు ఎన్నో రెట్లు మెగా అని, కేవలం గ్లోబల్ స్టార్ మాత్రమే కాదు, ప్లానెట్ స్టార్ అని వర్మ కితాబునిచ్చాడు.

# క్రీడోదయం

## ఓపెనర్ కేఎల్ రాహులే: రోహిత్ శర్మ

ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్‌కు టీమిండియా ఓపెనర్ ఎవరా? అనే సందిగ్ధతకు కెప్టెన్ రోహిత్ శర్మ క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహులే ఓపెనర్‌గా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. మిడిలార్డర్‌లో తాను బ్యాటింగ్ చేస్తానని వెల్లడించాడు. ఈ నిర్ణయం తనకు కష్టమైనా.. జట్టుకు అదే బెస్ట్ అని అభిప్రాయపడ్డాడు. ఆసీస్‌తో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ప్రారంభంకానున్న డే/నైట్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ పింక్ బాల్ మ్యాచ్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నాడు. రోహిత్ శర్మ గైర్హాజరీలో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా సత్తా చాటాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రోహిత్ రాకతో ఓపెనర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

ఈ మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. ఓపెనింగ్ స్లాట్‌పై క్లారిటీ ఇచ్చాడు. 'కేఎల్ రాహులే ఓపెనింగ్ చేస్తాడు. నేను మిడిలార్డర్‌లో ఏదొక స్థానంలో బ్యాటింగ్ చేస్తా. బ్యాటర్‌గా ఇది నాకు కష్టమే. కానీ జట్టుకు ఇదే బెస్ట్ ఆప్షన్. ఎలాంటి నిర్ణయమైనా జట్టు విజయం కోసమే తీసుకుంటాం. తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్-కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడారు. నా కొడుకును ఎత్తుకొని మరి వారి బ్యాటింగ్ చూశాను. రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అందుకే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదనిపించింది. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేం. పరిస్థితులను బట్టి మార్పులు ఉంటాయి. ఓవర్‌సీస్‌లో కేఎల్ రాహుల్‌కు మంచి రికార్డ్ ఉంది. జట్టులో కొనసాగేందుకు అతను పూర్తి అర్హుడు. తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధించడంలో రాహుల్ కీలక పాత్ర పోషించాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. పెర్త్ వంటి వికెట్‌పై నిలకడగా ఆడటం సులువైన పనికాదు. టీమ్ కాంబినేషన్‌ను మార్చాల్సిన అవసరం లేదనిపించింది. కెప్టెన్‌గా నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది జట్టు విజయానికి ఉపయోగపడాలి.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. తన సతీమణి రితికా సజ్దే ప్రసవ సమయంలో ఆమె పక్కనే ఉండేందుకు రోహిత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. నవంబర్ 15న రోహిత్ శర్మకు రెండో సంతానంగా కొడుకు పుట్టాడు. అతనికి అహాన్ అని పేరు పెట్టారు. శుక్రవారం మొదలయ్యే పింక్ బాల్ టెస్ట్‌లోనూ తొలి టెస్ట్ విజయ జోరును కొనసాగించాలని టీమిండియా భావిస్తోంది. భారత కాలమాన ప్రకారం ఈ మ్యాచ్ ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కానుంది.



## చరిత్ర సృష్టించిన బరోడా జట్టు

**టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు**

### 20 ఓవర్లలో 349 రన్స్‌తో రికార్డు

బరోడా జట్టు చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్‌లో సంచలన రికార్డ్ నమోదు చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌టైమ్ రికార్డ్ స్కోర్ నమోదు చేసింది. ఇండోర్ వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే ఇది అత్యధిక స్కోర్. బరోడా జట్టులో భాను పనియా(51 బంతుల్లో 5 ఫోర్లు, 15 సిక్సర్లతో 134 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. అభిమన్యు సింగ్ రాజ్‌పుత్(17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53), శివాలిక్ శర్మ(17 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 55), విష్ణు సోలంకి(16 బంతుల్లో 2 ఫోర్లు, 6 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలు బాదారు. ఈ మ్యాచ్‌లో బరోడా బ్యాటర్లు ఏకంగా 37 సిక్సర్లు బాదారు. టీ20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన జట్టుగానూ బరోడా చరిత్ర సృష్టించింది. సిక్కిం బౌలర్లలో టమంగ్, రోషన్ కుమార్ రెండేసి వికెట్లు తీయగా.. తరుణ్ శర్మకు ఓ వికెట్ దక్కింది. అనంతరం సిక్కిం నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 86 పరుగులే చేసి ఘోర పరాజయాన్ని చవిచూసింది. బరోడా బౌలర్లలో నినద్ రత్వా, మహేష్ పితియా రెండేసి వికెట్లు తీయగా.. కృనాల్ పాండ్యా, అతిత్ షేత్, అభిమన్యు సింగ్ రాజ్‌పుత్ తలో వికెట్ తీసారు. సిక్కిం బౌలర్ రోషన్ కుమార్ చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టీ20 క్రికెట్‌లోనే అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్‌గా చెత్త రికార్డ్ తన పేరిట లిఖించుకున్నాడు. అతను నాలుగో ఓవర్లు వేసి 81 పరుగులు సమర్పించుకున్నాడు. ఈ క్రమంలో అతను మోహిత్ శర్మ రికార్డ్‌ను అధిగమించాడు. ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున మోహిత్ శర్మ 4 ఓవర్లు బౌలింగ్ చేసి 73 పరుగులు సమర్పించుకున్నాడు.

## సునీల్ గవాస్కర్ ఓ జోకర్..

**ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు**



టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను ఉద్దేశించి ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లా మాట్లాడుతున్నాడని విమర్శించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో భారత్, ఆసీస్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి గవాస్కర్.. ఓ పత్రికకు రాసిన కాలమ్ వివాదాస్పదమైంది. రెండో టెస్ట్‌కు ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హాజెల్ వుడ్ దూరమవుతున్నాడని గవాస్కర్ పేర్కొన్నాడు. తొలి టెస్ట్ పరాజయంతో ఆసీస్ జట్టులో భయం అలుముకుందని ఈ కాలమ్‌లో ప్రస్తావించాడు. 'తొలి టెస్ట్ ఓటమితో ఆసీస్ జట్టు భయం అలుముకుంది. అందుకే ఆ జట్టు మేనేజ్‌మెంట్ కొందరి సీనియర్లపై వేటు వేసింది. తొలి టెస్ట్ మూడో రోజు హాజెల్ వుడ్ మాట్లాడిన మాటలతోనే అతన్ని జట్టులో నుంచి తప్పించనున్నారు. బౌలర్లు ఏం చేయలేరని, బ్యాటర్లే ఆసీస్‌ను రక్షించాలని అతను అన్నాడు. ఆ వ్యాఖ్యలతో ఆ జట్టులోని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. వాస్తవానికి హాజెల్ వుడ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదు. గతంలో టీమిండియా కూడా ఇలానే ఉండేది. ఇప్పుడు ఆసీస్‌లో అలా జరుగుతోంది.'అని పేర్కొన్నాడు. అయితే సన్నీ వ్యాఖ్యలపై ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో స్పందించాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్ చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లానే మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించాడు. అతని వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాడు. 'సునీల్ గవాస్కర్ ఇప్పుడు వినోద పరిశ్రమలో ఉన్నారని కొన్ని జట్లు అంటున్నాయి. ప్రస్తుతం ఆయన కామెంట్రీ ప్యానెల్‌లో సభ్యుడు. అలాంటి వ్యాఖ్యలను ఆయనకు వినోదాన్నిస్తే.. అదే కొనసాగించమనండి'అని పేర్కొన్నాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్‌పై ఆసీస్ మాజీ ఆటగాళ్లు కూడా విమర్శలు గుప్పించారు.

# చిత్రోదయం

## సంధ్య థియేటర్ యాజమాన్యంపై కేసు నమోదు



ఆర్టీసీ క్రాస్ రోడ్స్?లోని సంధ్య థియేటర్? యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. సంధ్య థియేటర్‌లో పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల మధ్య జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందారు. బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షోను చూసేందుకు హీరో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌కు రాగా.. అతడిని చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. దీంతో తొక్కిసలాట చోటుచేసుకున్నది. ఈ క్రమంలో వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవతి (39) అనే మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) కింద పడిపోయి జనాల కాళ్ల మధ్య నలిగిపోయారు. వారిద్దరూ తీవ్ర గాయాలతో సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే తల్లీకుమారులను పోలీసులు పక్కకు తీసుకెళ్లి సీపీఆర్ చేశారు. ఆ తర్వాత ఓ ప్రైవేట్ దవాఖాన తరలించగా.. చికిత్స పొందుతూ రేవతి మృతి చెందారు. శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో నిమ్స్?హాస్పిటల్‌కు తరలించగా.. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అయితే ఈ ఘటనకు సంబంధించి సంధ్య థియేటర్? యాజమాన్యంపై కేసు నమోదు అయ్యింది. థియేటర్ యాజమాన్యం సెక్యూరిటీ సరిగ్గా ఏర్పాటు చేయకపోవడంతోనే తొక్కిసలాట జరిగి ఓ మహిళ మృతి చెందరాని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు సంధ్య థియేటర్ యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.

## ఓటీటీలోకి అలియాభట్ జిబ్రా



బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం 'జిగ్రా'. ఈ సినిమాకు వసన్ బాల దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రోడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం డిసెంబర్ 06 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో వచ్చిన ఈ సినిమాలో అలియా భట్ అక్కగా నటించగా.. వేదాంగ్ రైనా తమ్ముడి పాత్రలో నటించాడు. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలో మెరిశాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తమ చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన సత్యభామ ఆనంద్ (అలియా భట్) తమ్ముడికి (వేదాంగ్ రైనా) అన్ని తానై పెంచుతుంది. అయితే ఒక బిజినెస్ పని మీద హన్షదావో అనే దీవికి వెళతాడు అంకుర్. ఈ క్రమంలోనే అతడి చేయని తప్పుకు డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటాడు. అయితే డ్రగ్స్ వాడినందుకు కోర్టు అంకుర్‌కు మరణశిక్ష విధిస్తుంది. ఈ విషయం సత్యభామకి తెలియడంతో తన తమ్ముడిని కాపాడుకునేందుకు హాన్షదావోకి వెళుతుంది. అయితే సత్య అక్కిడికి వెళ్లాక ఆమెకు ఎదురైన పరిస్థితులేంటి? తన తమ్ముడిని మరణశిక్ష నుంచి తప్పించి బయటకు తీసుకువచ్చిందా.. అసలు అంకుర్ డ్రగ్స్ కేసులో ఎలా ఇరుక్కున్నాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

## రష్మిక సినిమాకు స్టార్ హీరో వాయిస్




పుష్ప సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా . చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ భామ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి ది గర్ల్‌ఫ్రెండ్. రష్మిక లీడ్ రోల్‌లో వస్తోన్న ఈ చిత్రానికి టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. చాలా కాలానికి ఈ సినిమాకు సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. ఈ మూవీ టీజర్‌కు స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ వాయిస్ ఓవర్ ఇచ్చినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. సిల్వర్ స్క్రీన్‌పై సూపర్ కాంబోగా నిలిచిన రష్మికమందన్నా-విజయ్ దేవరకొండ ప్రేమలో మునిగి తేలుతున్నట్టు ఇప్పటికే ఇండస్ట్రీ సర్కిల్‌లో న్యూ్య హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే.

## పూరీ పవర్ ఫలాసఫీ




టాలీవుడ్ అగ్ర దర్శకుడు పూరీ జగన్నాథ్ మరో కొత్త పాడ్ కాస్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పూరీ సినిమాలను తెరకెక్కించడమే కాకుండా అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫిలాసఫీ పేరిటా పాడ్ కాస్ట్‌లు చేస్తాడన్న విషయం తెలిసిందే. పూరి మ్యూజింగ్స్ అనే ? పేరుతో పూరీ తన భావాలను వివిధ అంశాలపై మాట్లాడుతుంటాడు. ఈ విషయాలను యూట్యూబ్ వేదికగా అప్లోడ్ చేస్తూ ఉంటాడు. దీనికి ప్రేక్షకుల నుంచి కూడా మంచి ఆదరణ ఉంది. ఈ వారం పవర్ ఫిలాసఫీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. పవర్ అంటే ఏంటి.. నాకు అది కావాలి ఇది కావాలి అని కోరుకోవడం పవర్ కాదు. అవి నాకు వద్దు అనుకోవడం పవర్. జీవితంలో కొన్ని కొన్ని వదులుకునే సత్తా ఉండటం పవర్. చెయ్యి చాచటం పవర్ కాదు దానం చేయటం పవర్. అంత చలిలో నీ ఒంటి మీద ఉన్న శాలువ తీసి పక్కవాడికి కప్పడం పవర్. దాచుకోవడం పవర్ కాదు. పదిమందికి పంచడం పవర్. చాలా విషయాల్లో చాలా మందికి నో చెప్పగలగాలి. కానీ అలా చెప్పకపోవడం పవర్. జీవితంలో ఒంటరిగా ఉండగలగటం పవర్. నాకు పిల్లలు వద్దు అనుకోవడం పవర్. ఒంటరిగా నీతో నువ్వు కూర్చోగలగడం.. నీ నిర్ణయాలు నువ్వు తీసుకోగలగడం. ఎవరి మీద ఆధారపడకుండా బతకడం పవర్. సమస్యలు వస్తే వాటికి దూరంగా పోవడం పవర్ అవ్వదు. వాటిని ధైర్యంగా ఎదుర్కోవడం పవర్. సింపుల్‌గా బతకటం ఎవ్వరిని నొప్పించకుండా ఉండటం. ఇవన్ని పవర్‌ఫుల్ లక్షణాలు. ఒక రాజ్యాన్ని సృష్టించడానికి మీకు పవర్ కావాలి. అదే రాజ్యాన్ని వదులుకోవడానికి కూడా ఇంకా పవర్ కావాలి. ఈ విషయంలో మంచి ఉదాహరణ గౌతమ బుద్ధుడు. ఈ మధ్యకాలంలో బుద్ధుడి కంటే ఎక్కువ త్యాగం చేసిన వ్యక్తి ఒకడు ఉన్నాడు. అతని పేరు సిరిపాన్ని. అతను మలేషియన్ బిలియనర్. తన వద్ద ఉన్న 50 వేల కోట్ల ఆస్తిని వదులుకొని బౌద్ధ సన్యాసిగా మారాడు. అతను ఇప్పుడు థాయిలాండ్, మయన్మార్ బోర్డర్‌లో ఒక ఫారెస్ట్ లో ఉన్న బౌద్ధ మఠంలో సన్యాసి జీవితం గడుపుతున్నాడు. అంత డబ్బు మనం జీవితంలో సంపాదించలేము. చేతుల్లో ఉన్న అంత సంపదని సునాయాసంగా ధారాదత్తం చేయడం పవర్. ఇలా ఎన్నో పనులు మనం చేయలేకపోయినా కనీసం మీ పెదాల మీద ఎప్పుడూ ఒక చిరునవ్వు ఉంటే.. మీరు అందరికంటే పవర్‌ఫుల్ అంటూ పూరీ చెప్పుకొచ్చాడు.

## నాకు అదే పెద్ద విజయం : అల్లు అర్జున్



'పుష్ప', 'పుష్ప 2' సినిమాలతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పేరు ప్రపంచవ్యాప్తంగా మోత మోగిపోతుంది. ఆ సినిమాలు ఇచ్చిన సక్సెస్‌లు అలాంటివి మరి. కానీ ఈ సినిమాల కంటే కూడా తనకు అసలైన విజయం వేరే ఉందని తెలుపుతూ.. అల్లు అర్జున్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ మ్యాటర్‌లోకి వెళితే.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2 ది రూల్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలై రూల్ చేస్తోంది. 'పుష్ప' చిత్రంతో తన సత్తా చాటిన అల్లు అర్జున్, ఇప్పుడు 'పుష్ప 2'తో మరోసారి తన పవర్‌ని బాక్సాఫీస్‌కి పరిచయం చేస్తున్నారు. అయితే 'పుష్ప', 'పుష్ప2'లు ఎంతగొప్పగా విజయాలు సాధించినా కూడా.. అల్లు అర్జున్‌కు మాత్రం వాటికంటే కూడా పెద్ద విజయం ఒకటుంది. అదేంటని అనుకుంటున్నారా? 'పుష్ప 2' విడుదల వేళ తన కుమారుడు అల్లు అయాన్ రాసిన లేఖ. అవును.. ఈ లేఖని ట్విట్టర్ ఎక్స్‌లో షేర్ చేసిన అల్లు అర్జున్ ఇదే తను సాధించిన అతి పెద్ద విజయమని ప్రకటించారు. అల్లు అయాన్ తన స్వ హస్తాలతో 'ఐయామ్ ప్రౌడ్ ఆఫ్ యు నాన్న' అంటూ ఓ లేఖను రాశారు. ఈ లేఖను ఎక్స్‌లో పోస్ట్ చేసిన అల్లు అర్జున్ ఎమోషనల్ అవుతూ.. ఈ లెటర్ తన హృదయాన్ని హత్తుకున్నట్లుగా పేర్కొన్నారు. ఇంతకీ ఈ లెటర్‌లో ఏముందంటే.. "మీ సక్సెస్ పట్ల నాకు ఎంత గర్వంగా ఉందో చెప్పేందుకు ఈ లెటర్ రాస్తున్నా నాన్న.. ఈరోజు నాకు చాలా ప్రత్యేకం.. ఎందుకంటే ప్రపంచంలోనే ఒక గొప్ప నటుడి సినిమా రిలీజ్ అవుతోంది. నాకు మిక్స్‌డ్ ఎమోషనల్ ఫీలింగ్స్ ఉన్నాయి. పుష్ప 2 సినిమా మాత్రమే కాదు.. సినిమా పట్ల నీకున్న నిబద్ధతని తెలియజేస్తుంది. నా జీవితంలో ఎప్పటికీ నువ్వే హీరో నాన్న. నీకున్న కోట్లాది మంది అభిమానుల్లో నేను ఒకడిని" అంటూ అల్లు అయాన్ ప్రస్తావించాడు. చివరిగా పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్ అంటూ ఈ లెటర్‌లో పేర్కొన్నాడు. కొడుకు అల్లు అయాన్ చిన్న పిల్లాడు రాసిన లేఖ కాబట్టి ఏమైనా తప్పులు ఉంటే పెద్ద మనసుతో అర్థం చేసుకోండి అని అల్లు అర్జున్ పోస్ట్‌లో ప్రస్తావించాడు. ఈ లెటర్ చూసిన బన్ని అభిమానులు లైక్స్‌తో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కాగా, ఈ లేఖలోనే కాదు.. ఇటీవల జరిగిన 'పుష్ప 2' ప్రీ రిలీజ్ వేడుకలోనూ, అల్లు అర్జున్ అటెండ్ అయిన 'అన్‌స్టాపబుల్ షో'లోనూ అల్లు అయాన్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. 'పుష్ప తగ్గేదేలే' అంటూ యాక్షన్ చేసి ఫ్యాన్స్‌ను అలరించాడు.

# పుష్ప 2 స్క్రీనింగ్ లేనట్లే.. అధికారికంగా ప్రకటించిన ప్రసాద్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన తాజా చిత్రం పుష్ప 2 ది రూల్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే బుధవారం రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడుతుండగా.. బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుని రన్ అవుతుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ఓపెన్ అవ్వలేదన్న విషయం తెలిసిందే. గత నాలుగు రోజులు నుంచి అభిమానులు కూడా ప్రసాద్స్‌లో ఎప్పుడు స్టార్ట్ అవుతాయా ఎప్పుడూ బుకింగ్ చేద్దామా అని ఆతృతతో ఎదురుచూస్తున్నారు. దీనికి కారణం ఏంటి అని చూస్తే.. ప్రసాద్ మల్టీప్లెక్స్ యాజమాన్యంకు.. 'పుష్ప 2' నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్‌కి ఇంకా డీల్ కుదరట్లేదు అని తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి ప్రసాద్ నుంచి ఎక్కువ షేర్ మైత్రి అడిగినట్లు సమాచారం. అయితే ఈ వార్తలపై ప్రసాద్స్ మల్టీప్లెక్స్ తాజాగా స్పందించింది. పుష్ప 2 సినిమాను ప్రసాద్స్‌లో ప్రదర్శించట్లేమని వెల్లడించింది. మా విలువైన స్పాన్సర్స్ కి, పార్టనర్స్‌కి.. 2 దశాబ్దాలకు పైగా.. మేము సినీ ప్రేక్షకులకి గొప్ప సినిమా అనుభూతిని అందించడానికి కట్టుబడి ఉన్నాము. అనుకోని కారణాల వల్ల, మేము పుష్ప 2 సినిమాను ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లో ప్రదర్శించలేక పోతున్నాము. ఈ విషయం మీకు ఇబ్బంది కలిగించి ఉంటే మేము దానికి చాలా చింతిస్తున్నాము. ఈ విషయంలో మా హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకుంటున్నాము. ఈ వివాదాన్ని అర్థం చేసుకొని మాతో ఉన్నందుకు ధన్యవాదాలు. మీ మద్దతు.. విధేయత మాతో ఎల్లప్పుడు ఉంటాయని కోరుకుంటున్నాము అంటూ ప్రసాద్స్ అధికారికంగా వెల్లడించింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609